/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
19-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 260
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, గురువారం, తిథి : పంచమి తె.01.12 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, సా:09.03 వరకు, వర్జ్యం: సా.07.06-08.41 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.05-10.51 వరకు, రాహుకాలం: మ.01.27-02.54 వరకు




## రైతులు, కేంద్ర ఉద్యోగులపై కేంద్రం వరాల జల్లు

ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంపు
గోధుమలకు కనీస మద్దతు ధర రూ.150 పెంపు
కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యం పెంపు
డీఏ పెంపు సహా, రైల్వే ఉద్యోగులకు బోనస్
78 రోజుల జీతంతో సమాన బోనస్
రైల్వే ఉద్యోగులకు కేంద్రం దసరా కనుక ప్రకటన
12 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు లబ్ధి
అడ్హాక్ బోనస్‌కు కేంద్రం ఆమోదం


2



## కరెంట్ బిల్లులు పెరగడానికి అదానీయే కారణం

ఆయనకు ప్రభుత్వం మద్దతు ఉంది
అదానీ గ్రూప్‌పై ఎందుకు విచారణకు ఆదేశించడం లేదు
అధికారంలోకి వస్తే అదానీ గ్రూప్‌పై దర్యాప్తు చేపడతాం
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు

వివరాలు.. 2లో



## ఐదుగురూ దోషులే..

జర్నలిస్టు సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో తీర్పు



## ఎన్నికల పోరులో గెలిచేది కాంగ్రెస్ మాత్రమే

ప్రజల తెలంగాణకు.. దొరల తెలంగాణకు మధ్య పోరు
అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల అమలు
ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కల సాకారం చేశాం
హామీలో మోసం చేస్తున్న సీఎం కేసీఆర్
బిఆర్ఎస్‌కు ఓటేస్తే.. బిజెపికి వేసినట్లే
ఈ రెండు పార్టీలవి కుమ్మక్కు రాజకీయాలు
ములుగు సభలో స్పష్టం చేసిన రాహుల్, ప్రియాంక

ఆరు గ్యారెంటీ కార్డులతో రామప్పలో పూజలు

2



కాంగ్రెస్ గెలిస్తే..

# రైతుబంధుకు రాంరాం

“పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్. కరెంటు కాటకలుస్తుంది. మళ్లీ మొదటికి వస్తుంది.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా.. ఇప్పుడు వచ్చి మస్తు చెబుతరు.. ఎలక్షన్లు కాబట్టి గోల్‌మాల్ తిప్పాలని అడ్డం పొడువు మాట్లాడుతరు. ఏది నిజమో.. ఏది కాదో ఆలోచించాలి..” -సీఎం కేసీఆర్

## కరెంటు కాటగలుస్తది జాగ్రత్త : సీఎం కేసీఆర్

తెలంగాణను పుణ్యానికి ఇవ్వలేదు..

చావు నోట్లో తలకాయ పెడితే తప్ప రాష్ట్రం రాలేదు : సీఎం కేసీఆర్

మనషులే కాదు.. మహబూబ్‌నగర్ చెట్లు కూడా బక్క పడిపోయాయని బాధపడ్డాం.. కన్నీళ్లు పెట్టుకున్నాం
పాలమూరు ఎత్తిపోతలతో ఈ ప్రాంతం బంగారు తునక
చావునోట్లో తలపెడితే తెలంగాణ ఇచ్చారు
3 గంటల కరెంట్ అన్నోళ్లను గమనించండి
మరో పదేళ్లు ఇలాగే సాగితే తెలంగాణ పురోగమిస్తది
కాంగ్రెస్, బీజేపీలతో జాగ్రత్తగా ఉండాలి
బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి సాగుతది
జడ్చర్ల సభలో సీఎం కేసీఆర్ పిలుపు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 18 (మనం న్యూస్): పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ చెబుతుందని.. కరెంటు కాటగలుస్తుంది జాగ్రత్త అంటూ రైతులు, ప్రజలను సీఎం కేసీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ఇచ్చానని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్.. చావునోట్లో తలకాయి పెడితేనే ఇచ్చిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తి అయితే బంగారు తునకగా మారుతుందన్నారు. బుధవారం జడ్చర్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ‘నిన్నగాక మొన్నం మేనిఫెస్టో విడుదల చేశాం. పెన్షన్ ఇస్తే ఓట్ల కోసం లంగమాటలు చెప్పలే. సంసారం చేసినట్లు.. ఎట్లైతే ..మిగతా 10లో



## పశ్చిమ దేశాలను ఢీకొనేందుకు రష్యా, చైనా అడుగులు

పుతిన్‌కి ఘనస్వాగతం పలికిన చైనా
రెండు దేశాల మధ్య రాజకీయ పరస్పర విశ్వాసం నిరంతరం పెరుగుతోంది
రష్యాతో స్నేహంపై జిన్‌పింగ్ ప్రశంసలు

కిర్గిజ్‌స్తాన్, అక్టోబర్ 18 : ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ రష్యా వెలుపల ఇతర దేశాల పర్యటనలకు వెళ్తున్నాడు. ఇటీవల కిర్గిజ్‌స్తాన్‌లో ..మిగతా 2లో

### మంచిమాట

తనని తాను..
వశపర్చుకోగలిగిన
మనిషిని దేవతలు సైతం..
ప్రభావితం చేయలేరు
అతని విజయాలను,
అపజయాలుగా
మార్చలేరు

శుభోదయం



## అవసరమైతే.. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన

బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే జాబ్ క్యాలెండర్
టీఎస్‌పీఎస్సీ ద్వారా ప్రతి ఏటా ప్రభుత్వ ఖాళీల భర్తీ
నిరుద్యోగ యువకుల కలలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చొరవ
2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ శ్రీకారం
ఇప్పటికే 1.30 లక్షల ఖాళీలను భర్తీ
మిగిలిన వాటిని కూడా త్వరలో భర్తీ చేస్తాం
కరీంనగర్ నుంచే తెలంగాణ పోరు ప్రారంభమైంది
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు వెల్లడి

వివరాలు.. 10లో

‘కొంతమంది చిల్లర రాజకీయం చేస్తున్నారు. ప్రవల్లిక అనే అమ్మాయి హైదరాబాద్‌లో మరణిస్తే.. ఆ యువతి మతిని రాజకీయం చేశారు. ఈరోజు బాధిత కుటుంబం నా దగ్గరకు వచ్చారు. ఆ కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మాట ఇచ్చాను. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, బీజేపీ నేతలు వస్తారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం.. తప్పకుండా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఉద్యోగులు విడుదల చేస్తాం. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తాం.’’

- కేటీఆర్, మంత్రి

## కాంగ్రెస్‌తో ప్రజలకు ఏం అవసరం లేదు



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు, కన్నీళ్లే
రాహుల్ గాంధీ ఎలక్షన్ గాంధీ పేరు మార్చుకోవాలి
నిజామాబాద్‌లో బీఆర్ఎస్ బలంగా ఉంది
65ఏళ్లలో సాధ్యం కానిదీ తొమ్మిదేళ్లలో అయ్యింది
విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, అక్టోబర్ 18 (మనం న్యూస్): రాహుల్ గాంధీ ఆయన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. ఎన్నికల వచ్చినప్పుడు వచ్చి ఏదో నాలుగు ముచ్చట్లు చెప్పి దానితో నాలుగు ఓట్లు వస్తాయని అనాలోచితమైన చర్య అని విమర్శించారు. తెలంగాణ చాలా జాగరూకతతో వ్యవహరించే సమాజమని, ఈ చైతన్యం కలిగిన ప్రజలు అని చెప్పారు. బోధన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశం, విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎంత బలంగా ఉందంటే ఎక్కడెక్కడి నాయకులు ఇక్కడికి వస్తున్న దాన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. మొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చారని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని, వచ్చే వారందరికీ స్వాగతం తెలిపారు. వచ్చే వారందరికీ స్వాగతం చెబుతున్నాం. వచ్చి మీరు ఏం చెప్తారో చెప్పండి. టూరిస్టులు వచ్చి చూడండి. నిజామాబాద్ మొత్తం తిరగండి.. ..మిగతా 10లో



## కాంగ్రెస్‌లో మరోమారు సీఎం సీటు రచ్చ

అప్పుడే మొదలయిన అధికార రేసు
పోటీలో ఐదారుగురు అభ్యర్థులు
జానా వ్యాఖ్యలతో పార్టీలో కలకలం

హైదరాబాద్, అక్టోబర్ 18 (మనం న్యూస్): ఆలు లేదు.. చూలు లేదు.. కొడుకు పేరు సోమలింగం అన్నది సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నా.. ఎన్నికల ముందు మాత్రం అంతులోని వారంతా ఆతము సీఎం పదవికి అర్హులమని ప్రకటిస్తారు. తాజాగా జానారెడ్డి తన మనసులో మాటను బయటపెట్టారు. తాను సీఎం కావాలన్న కోరికను ..మిగతా 2లో

## యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది



తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టే
బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా యువత నిశ్శబ్దయుద్ధం చేస్తోంది
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 18 (మనం న్యూస్): రాష్ట్రంలో నిశ్శబ్దంగా ఉన్న యువత.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది అయితే.. తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టేనని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పెద్దపల్లికి చెందిన బీఆర్ఎస్ జెడ్పీటీసీ సంధ్యారాణితో ..మిగతా 2లో

మనం
Follow : @Manamnews
గురువారం | హైదరాబాద్
19 | 10 | 2023
www.manamnews.com
epaper.manamnews.com

## కరెంట్ బిల్లులు పెరగడానికి అదానీయే కారణం

మధ్యప్రదేశ్, అక్టోబర్ 18: అదానీ గ్రూప్‌పై కేంద్ర ప్రభుత్వం ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. దేశంలో విద్యుత్తు బిల్లుల పెరుగుదలకు అదానీయే కారణమని ఆరోపించారు. విద్యుత్తు బిల్లుల రూపంలో ఇప్పటివరకు రూ.12 వేల కోట్లు ప్రజల నుంచి దోచుకున్నారని విమ ర్శించారు. విదేశాల నుంచి కొనుగోలు చేసిన బొగ్గు ధరను రెట్టింపు చేయటం వల్ల.. విద్యుత్తు బిల్లులు పెరుగుతున్నాయని రాహుల్ పేర్కొన్నారు. దిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. బొగ్గు ధరల పెరుగుదలపై లండన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్‌లో వచ్చిన కథనాన్ని ప్రస్తావించారు. అదానీ ఇండోనేషియాలో బొగ్గు కొనుగోలు చేస్తారు. ఆ బొగ్గు భారత్ చేరేసరికి ధర రెట్టింపు అవుతుంది. ఈ విధంగా దాదాపు రూ.12 వేల కోట్లు దేశ ప్రజల నుంచి అదానీ దోచుకున్నారు. బొగ్గు రేటు పెంచటం వల్ల విద్యుత్తు బిల్లులు పెరుగుతున్నాయి. దీనికి కారణం అదానీ అని తేలింది. దేశ ప్రజలు ఇది అర్థం చేసుకోవాలి. మీ విద్యుత్తు బిల్లులు పెరుగుతున్నాయంటే అందుకు కారణం అదానీ. రూ.12 వేల కోట్లు మీ నుంచి అదానీ తీసుకున్నారు. ఈ మాట నేను మాత్రమే కాదు లండన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ చెబుతోంది. ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఈ కథనంపై దేశంలోని ఒక్క మీడియా కూడా ప్రశ్నించదని అన్నారు. అదానీ గ్రూప్‌పై ప్రభుత్వం ఎందుకు విచారణకు ఆదేశించడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. అదానీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహి స్తూ.. ఆయనను కాపాడుతున్నారని ఆరోపించారు. అదానీకి.. ప్రభు త్వం నుంచి పూర్తి మద్దతు ఉందని.. ఆయన వెనుక ఉన్న శక్తి ఎవర నేది ప్రతి ఒక్కరికి తెలుసని చెప్పారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే.. అదానీ గ్రూపు లపై విచారణకు ఆదేశించనున్నట్లు తెలిపారు. అదానీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ.. తన స్పష్టమైన వైఖరిని చెప్పాలని డిమాం డ్ చేశారు. దేశప్రజల అభివృద్ధికి కాంగ్రెస్ ఎప్పుడు కట్టుబడి ఉంటుం దని తెలిపారు. ఇప్పటికే కర్ణాటకలోని తమ ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని ఇస్తుందని.. మధ్యప్రదేశ్‌లో అధికారంలో వచ్చాక అక్కడ కూడా అమలు చేస్తామన్నారు.

## ఐదుగురూ దోషులే..

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : జర్నలిస్టు సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో దిల్లీ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసుతో సంబం ధమున్న ఐదుగురు నిందితులను దోషులుగా తేల్చింది. టీవీ జర్నలి స్ట్ సౌమ్య విశ్వనాథన్ హత్య కేసులో నిందితులుగా ఉన్న ఐదుగురిని దోషులుగా తేల్చుతూ ఢిల్లీ కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరిం చింది. ఐపీసీలోని మోకా చట్టం ప్రకారం రవికపూర్, అమిత్ శుక్లా, బల్జీత్, అజయ్ కుమార్‌లను దోషులుగా తేల్చుతూ అదనపు సెషన్స్ కోర్టు జడ్జి రవీంద్ర కుమార్ పాండే ప్రకటించారు. ఈ కేసులో మొ త్తం ఐదుగురు నిందితుల్ని న్యాయస్థానం దోషులుగా తేల్చింది. నలుగురు నిందితులు రవి కపూర్, అమిత్ శుక్లా, బల్జీత్ మల్లిక్, అక్షయ్ కుమార్‌ను హత్య, దోపిడీ అభియోగాల కింద దోషులుగా నిర్ధారించగా.. వారికి సాయం చేసిన అభియోగాలపై అజయ్ సేఠిని కూడా దోషిగా ప్రకటించింది. వీరికి త్వరలోనే శిక్ష ఖరారు కానుంది. 15 ఏళ్ల క్రితం దేశ రాజధాని దిల్లీలో దారుణ హత్యకు గురైన ప్రము ఖ టీవీ జర్నలిస్టు సౌమ్య విశ్వనాథన్ ఉదంతం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. 2008 సెప్టెంబర్ 30న సౌమ్య తెల్లవారుజా మున మూడున్నర గంటల ప్రాంతంలో ఆఫీసు నుంచి కారులో ఇంటికి తిరిగి వస్తుండగా ఆమెను దుండగులు అడ్డగించి దోపిడీకి యత్నించారు. అనంతరం ఆమెపై కాల్పులు జరిపి పరారయ్యారు. ఈ కాల్పుల్లో ఆమె ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకు న్న పోలీసులు ఈ కేసులో ఐదుగుర్ని అరెస్ట్ చేయగా 2009 మార్చి నుంచి వారు జ్యూడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. అప్పటి నుంచి దీనిపై సుదీర్ఘ విచారణ జరగ్గా.. తాజాగా నిందితులందరినీ దోషులు గా తేల్చుతూ దిల్లీ కోర్టు తీర్పు వెలువరించింది.

## పశ్చిమ దేశాలను ఢీకొనేందుకు రష్యా, చైనా అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన ఓ సమావేశానికి హాజరైన వ్లాదిమిర్ పుతిన్ తాజాగా చైనా పర్యటనకు వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయనకు చైనా ఘనస్వా గతం పలికింది. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్, రష్యా అధినేత పుతిన్ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. గత దశాబ్ధకాలంలో తాను పుతిన్ ను 42 సార్లు కలిశానని, మంచి స్నేహాన్ని పెంచుకున్నానని జిన్ పింగ్ అన్నారు. పుతిన్ తో తనకున్న సన్నిహిత సంబంధాలను ప్రశంసించారు. చైనా, రష్యాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాల ను మరింత పెంపొందించుకోవాలని ఇరుదేశాధి నేతలు భావిస్తున్నా రు. రెండు దేశాల మధ్య రాజకీయ పరస్పర విశ్వాసం నిరంతరం పెరుగుతోందని జిన్‌పింగ్ అన్నారని జిన్హువా వార్త సంస్థ తెలిపింది. చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెల్ అండ్ రోడ్ ఇనియేటివ్(బీఆర్ఐ) ఫోరంలో పాల్గొనేందుకు పుతిన్ చైనా రాజధాని బీజింగ్ వెళ్లారు. బీఆర్ఐ పనితీరును పుతిన్ కొనియాడా రు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పుతిన్ తొలిసారిగా చైనాను సంద ర్శించారు. యుద్ధం తర్వాత పుతిన్ సందర్శించిన రెండో దేశం చైనా. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా అకత్యాలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసీసీ) అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏడాది న్నర పాటుగా పుతిన్ రష్యాను వదిలి వెళ్లలేదు. రష్యా సభ్యదేశంగా ఉన్న బ్రిక్స్, జీ20 సదస్సులకు ఆయన హాజరుకాలేదు. ఆయన స్థానంలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీలావ్రోవ్ పాల్గొన్నారు.

# ఎన్నికల పోరులో గెలిచేది కాంగ్రెస్ మాత్రమే



ములుగు, అక్టోబర్ 18 (మనం న్యూస్): రాష్ట్రంలో దొరల తెలంగా ణ.. ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు జరుగు తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిందని అన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే..బిజెపికి వేసినట్లేనని అన్నారు. ములుగులో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రాహుల్ ప్రసం గించారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చింది.. ఆ హామీని కాంగ్రెస్ ఎలా సాకారం చేసిందో ప్రపంచమంతా చూసింద న్నారు. సాధారణంగా తమకు నష్టం కలిగించే నిర్ణయాలు పార్టీలు తీసు కోవని, కాంగ్రెస్ మాత్రం తనకు నష్టం కలుగుతుందని తెలిసినా తెలం గాణ ఇచ్చిందన్నారు. కేసీఆర్ గతంలో ఎన్నో హామీలు ఇచ్చారు. దళి తులకు 3ఎకరాల భూమి ఇస్తామన్నారు.. ఇచ్చారా? ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నారు.. ఇచ్చారా? డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు.. ఎంత మందికి ఇచ్చారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామన్నారు.. ఎంత మందికి చేశారని అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలన్నీ మేం నెరవేర్చాం. రాజస్థాన్‌లో అందరికీ ఉచిత వై ద్యం ఇస్తామన్నాం.. అమలు చేసి చూపాం. రూ.25 లక్షల వరకు ఉచి తంగానే వైద్యం అందిస్తున్నాం. రాజస్థాన్‌లో ఉచిత వైద్యం పథకం దేశం లోనే అద్భుతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం క్వింటాల్ రూ.2,500కు కొంటున్నాం. దేశంలోనే వరిధాన్యం కొనుగోలు ధర ఛత్తీస్‌గఢ్‌లోనే ఎక్కువన్నారు. కర్ణాటక వెళ్లి చూడండి.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచి తంగా ప్రయాణిస్తున్నారు. ప్రతి నెలా మహిళలకు వారి అకౌంట్‌లోకి ఉచితంగా డబ్బు పడుతోంది. ఇచ్చిన మాటను కాంగ్రెస్ తప్పకుండా నిలబెట్టుకుంటుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణలో బీజేపీ చిరునామా కోల్పోయింది. ఇక్కడ బీఆర్ఎస్ గెలవాలని బీజేపీ కోరుకుం టోంది. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయి. వాటితో ఎంఐఎం కూడా కలిసే ఉంది. పార్లమెంట్‌లో బీజేపీ ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు తెలిపింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్, బీజే పీ, ఎంఐఎం మిలాఖత్ అయ్యాయి. కేసీఆర్‌పై సీబీఐ, ఈడీ, ఐటీ కేసు లు ఏమీ ఉండవు.. ఇదే బీఆర్ఎస్, బీజేపీ మిలాఖత్‌కు నిదర్శనం అన్నా రు. నన్ను కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా వేధించింది.. కానీ, కేసీఆ ర్‌పై మాత్రం ఒక్క కేసు కూడా ఉండదు. మీరు బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకు వేసినట్టేనని రాహుల్ గాంధీ అన్నారు. దొరల తెలంగాణ, ప్రజ ల తెలంగాణ మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహు ల్ గాంధీ అన్నారు. ములుగు జిల్లా రామంజపూరంలో కాంగ్రెస్ నిర్వ హించిన విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అభివృద్ధి అనే గ్యారంటీతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు చెల్లాయని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రియాంకగాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మీ ఆశలు నెరవేరకుండా చేసిందని, మీ ఆశలు, ఆశయాలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా ప్రజల ఆకాంక్షలకే విలువ ఇచ్చిందని, రాజకీయ మూల్యం చెల్లించి మరీ తెలంగాణను సోనియా గాంధీ ఇచ్చారని తెలిపారు. రాజకీయంగా నష్టమని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, ప్రత్యేక తెలంగాణ కావాలనే స్వప్నాన్ని మీరు నెరవేర్చుకున్నారని ప్రియాంకగాంధీ తెలిపా రు. 'సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం దొరుకుతుందని అనుకున్నారు. ఉద్యోగాల కోసం యువత ఆత్మహత్యలు ఆగుతాయని అనుకున్నారు. తెలంగాణ వస్తే రైతుల జీవితం బాగుపడుతుందని ఆశిం చారు. అయితే బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరు. తెలం గాణ ప్రజల దీర్ఘకాలిక లక్ష్యాలు నెరవేరాలని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఎప్పుడూ ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల గురించే ఆలోచించారు. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసమే రాష్ట్రానికి ఎన్నో జాతీయ సంస్థలను ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఒక రోడ్‌మ్యాప్ రూపొందించింది. ప్రజల కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను తీసుకొస్తుంది. ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చేలా గ్యారంటీ కార్డు ఇస్తున్నాం' అని ప్రియాంక స్పష్టం చేశారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఆదుకుంటాం. రాష్ట్రంలో 40 లక్షల మంది యువత ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువత, ఉద్యోగులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ పక్రియలోనూ భారీగా అవినీతి జరుగుతోంది. విద్యాల యాల్లోనూ బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు జరగలేదు. ప్రభుత్వ వర్సిటీలను నిర్లక్ష్యం చేసి ప్రైవేట్ వర్సిటీలను ప్రోత్సహిస్తున్నా రు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతను ఆదుకుంటాం. అలాగే రైతులకు సంబంధించి అన్ని పంటలకు మద్దతు ధరలకంటే ఎక్కువ చెల్లిస్తాం. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం'అని ప్రియాంక హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్కలు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ కార్డులతో రామప్పలో పూజలు

హైదరాబాద్/ములుగు,అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు పెంచింది. ఇప్పటికే తొలి జాబితా ప్రకటించగా.. బుధవారం నుంచి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టింది. జాతీయ అగ్రనేతలను ప్రచారంలోకి కాంగ్రెస్ దించింది. అందులో భాగంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. బుధవారం సాయంత్రం బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు రాహుల్, ప్రియాంక చేరుకోగా.. రాష్ట్ర నేతలు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంటనే బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగు జిల్లాలోని రామప్ప గుడికి చేరుకున్నారు. రామప్ప దేవాలయంలో రాహుల్, ప్రియాంక ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కార్డును దేవుడి పాదాల వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ నేతలందరూ పాల్గొన్నారు.



## రైతులు, కేంద్ర ఉద్యోగులపై కేంద్రం వరాల జల్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18: పండగ వేళ కేంద్ర ప్రభుత్వ, రైల్వే ఉద్యో గులతో పాటు అన్నదాతలకు కేంద్ర శుభవార్త తెలిపింది. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు సహా, రైల్వే ఉద్యోగులకు బోనస్, రబీ సీజన్‌లో ఆరు పంట లకు కనీస మద్దతు ధర పెంపు వంటి వాటికి కేబినెట్ ఆమోదం తెలి పింది. 2024-2025 రబీ సీజన్‌కు గానూ గోధుమ, బార్లీ, సన్‌ఫ్లవర్, శనగ, ఆవాలు, కందులు ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గోధుమలకు కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.150 పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం ప్రకారం.. గోధుమల కనీస మద్దతు ధరను రూ.150 పెంచడంతో క్వింటా గోధుమల ధర రూ.2,275కు చేరుకుంది. అలాగే బార్లీపై రూ.115 పెంచి రూ.1850బీ శెగపై రూ.105 పెంచి రూ.5440 బీ కందులుపై రూ.425 పెంచి రూ.6425బీ ఆవాలుపై రూ.200 పెంచి రూ.5650బీ సన్‌ఫ్లవర్‌పై రూ.150 పెంచి రూ.5,800గా కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. కేబినెట్ సమా వేశం అనంతరం నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడి యాకు తెలిపారు. పండుగకు ముందే ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు మోడీ ప్రభుత్వం పెద్ద కానుకను అందించింది. కేబినెట్ సమావేశంలో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యం పెంపునకు ఆమోదం తెలిపింది. డియర్‌నెస్ అలవెన్స్‌లో 4 శాతం పెంపుతో 42 శాతం నుంచి 46 శాతానికి పెంచారు. అక్టోబరు 18 నాడు మంత్రివర్గ సమా వేశం జరిగింది. దీనిలో డియర్‌నెస్ అలవెన్స్ పెంపునకు ఆమోదం లభించింది. కరువు భత్యం పెంపుతో పాటు కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు అక్టోబర్ నెల జీతం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. జూలై నుండి సెప్టెంబర్ వరకు ఉన్న బకాయిలను కూడా అక్టోబర్ నెల జీతంతో పాటు కేంద్ర ఉద్యోగులు.. పెన్షనర్లకు ఇవ్వవచ్చు. నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 15 నుండి ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 24న దసరా, నవంబర్ 12న దీపావళి. ఈ పండుగల కల్లా కేంద్ర ఉద్యోగు లు, పెన్షనర్లకు డియర్‌నెస్ అలవెన్స్‌ను పెంచాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 47 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. డియర్‌నెస్ అలవెన్స్ పెంపుతో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు ద్రవ్యోల్బణం నుంచి ఉపశమ నం పొందుతారు. ఇటీవలి కాలంలో ఆహార ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. అయితే, రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 6.83 శాతంగా ఉన్న సెప్టెంబర్‌లో 5.02 శాతానికి పడిపోయింది. దీపావళికి ముందు రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రైల్వే ఉద్యోగులకు వారి 78 రోజుల జీతంతో సమానంగా బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వల్ల 11.07 లక్షల మంది జాతీయ రవాణా సంస్థలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. బోనస్ చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ.1968.87 కోట్ల భారం పడుతుందని భావిస్తున్నట్లు మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటన చేస్తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం 2022-23 ఆర్థిక సంవత్సరానికి 78 రోజుల వేతనానికి సమానమైన ఉత్పాదకత లింక్డ్ బోనస్‌ని అన్ని అర్హతలు కలిగిన నాన్ గెజిటెడ్ రైల్వేలకు ఆమో దించిందని తెలిపారు. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గాను 78 రోజులకు సమానమైన వేతనాన్ని బోనస్‌గా చెల్లించనున్నారు. రైల్వేలో ని ఆర్పీఎఫ్, ఆర్పీఎస్ఎఫ్ సిబ్బంది మినహా ట్రాక్ మెయింటెయినర్లు, లోకో పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వై జర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్‌మెన్, మినిస్టీరి యల్ సిబ్బంది, ఇతర గ్రూప్ 'సి' సిబ్బందికి ఈ నిర్ణయం ప్రయోజనం చేకూరుస్తుంది. బోనస్ చెల్లింపు వల్ల ఖజానాపై రూ.1,968.87 కోట్ల భారం పడుతుందని భావిస్తున్నట్లు మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు.రైల్వే ఉద్యోగులకు ప్రయోజనా లను కల్పిస్తూ, 11,07,346 మంది రైల్వే ఉద్యోగులకు రూ.1,968.87 కోట్ల పీఎల్‌బీని చెల్లించేందు కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2022-2023 సంవత్సరం లో రైల్వే పనితీరు చాలా బాగుంది. రికార్డు స్థాయిలో 1,509 మిలియన్ టన్నుల కార్గో లోడ్ అయిందని అధికారిక ప్రకటన తెలిపింది. దీనితో పాటు, ఈ ఆర్థిక సంవత్సరంలో రైల్వేలో సుమారు 6.5 బిలియన్ల (650 కోట్లు) ప్రయాణికులు రైలులో ప్రయా ణించారు. మూలధన వ్యయం, రైలు కార్యకలాపాలలో సామర్థ్యం, మెరుగైన సాంకేతికత కారణంగా మెరుగైన మౌలిక సదుపాయాలతో రైల్వే రికార్డు పనితీరు అంచనా వేయబడిందని ప్రకటన పేర్కొంది. రైల్వే ఉద్యోగుల పనితీరును మరింత మెరుగుపరిచేందుకు కషి చేసేందుకు పీఎల్‌బీ చెల్లింపు ప్రోత్సాహకంగా పనిచేస్తుందని ఆ ప్రకటన పేర్కొంది.

## కాంగ్రెస్‌లో మరోమారు సీఎం సీటు రచ్చ

(మొదటిపేజీ తరువాయి)

బయటపెట్టారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో సీఎం సీటు ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా సీఎం కుర్చీపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి తన మనసులోని ఆశను, అభిప్రాయాన్ని బయటపెట్టారు. ప్రజల హృదయాల్లో తాను సీఎం కావాలని ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా గుర్రంపాడులో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. తనకు తానుగా ఏనాడు, ఏ పదవీ కోరుకోలేదన్నారు. సీఎం అయ్యే అవకాశం హఠాత్తుగా రావచ్చేమోనని అన్నారు. ఏ పదవి వచ్చినా కాదననని చెప్పారు. ఇప్పటి వరకు ఏ సీఎం చేయనన్ని శాఖలు తానును నిర్వర్తించానని జానారెడ్డి చెప్పుకొ చ్చారు. 21 ఏళ్ల వయసులోనే రాజకీయాల్లోకి వచ్చానని, 36 ఏళ్లకే మంత్రిని అయ్యాయని గుర్తు చేసుకున్నారు. తనకు 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఏ పదవులైనా వాటంతట అవే వస్తాయంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది కాబట్టే ఎక్కువ మంది పార్టీలోకి వస్తున్నారని ఆయన అంచనా వేశారు. ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు కాలేదా? అని ఆయన అన్నారు. అవసరమైతే తన కొడుకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాడని, తాను ఎమ్మెల్యేను అవుతానని ఆయన తెలిపారు. కాగా జానారెడ్డి ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఆయన కుమారుడు జయవీర్ నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇకపోతే కాంగ్రెస్‌లో నల్లగొండ నుంచే సిఎం పోటీకి ఎక్కువ మంది ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు కూడా సిఎం రేసులో ఉన్నారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేశారు కనుక ఒక పోటీ తప్పింది. ఇక మల్లు భట్టి విక్రమార్క, విహెచ్, రేవంత్‌లు కూడా పోటీలో ఉన్నారు. వీరంతా సిఎం పదవి కోసం ఇప్పటి నుంచే కర్చీఫ్ వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తాను సీఎం రేసులో ఉన్నానని ఆయన చెప్పడం ఇప్పుడు పార్టీలోనూ, రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశమైంది. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి తానే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పుకుం టున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయమని, డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే రోజు ఎల్బీ స్టేడియంలో ఆరు గ్యారంటీలపై సంతకం పెట్టడం ఖాయమన్నారు. ఆ సభకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే వస్తారని చెప్పుకొచ్చారు. 2018తో పోలిస్తే ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలపడిందన్నారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం సీఎం సీటు వైపు ఆశగా చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

## గాజాలో దారుణం.. ఆసుపత్రిలో పేలుడు

జెరూసలెం, అక్టోబర్ 18: గాజాలో గతంలో ఎన్నడూలేని విధంగా ఆసుపత్రిలో పేలుడు సంభవించి 500 మంది మరణించి నట్లు సమాచారం. దీనికి ఇజ్రాయెల్ వైమానిక దాడులే కారణమని హమాస్ ఆరోపిస్తోంది. గాజా సిటీలోని అల్ అహ్లి ఆసుపత్రిలో ఈ దారుణ ఘటన జరిగిందని తెలు స్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే దశాబ్దాలుగా జరుగుతున్న ఇజ్రాయెల్, పాలస్తీనా ఘర్షణల్లో ఇదే అతి పెద్ద దారుణ ఘటన అవుతుంది. మరోవైపు ఉత్తర గాజాలో ఉన్న ప్రజలంతా దక్షిణ గాజాకు వెళ్లాలని ఆదేశించిన ఇజ్రాయెల్ అక్కడా బాంబు దాడులు చేస్తోంది. మంగళవారం దక్షిణ గాజాపై చేసిన దాడుల్లో డజన్ల సంఖ్యలో పాలస్తీనా వాసులు మరణిం చారు. వారిలో ఉత్తర గాజా నుంచి వలస వచ్చిన వారూ ఉన్నారు. ఇటు లెబనాన్ సరిహద్దులోనూ మంగళవారం ఇజ్రాయెల్, హెజ్ బొల్లా మధ్య ఘర్షణ జరిగింది.

## సామాన్య పౌరుల మరణాలు ఆందోళనకరం..

### గాజా ఆసుపత్రి ఘటనపై మోదీ దిగ్భ్రాంతి



న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ.. గాజాలోని ఆసుపత్రిలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై భారత ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పౌరుల మరణాలు చాలా తీవ్రమైన అంశమని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ''గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిలో పెను ప్రాణనష్టం సంభవించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. ప్రస్తుత ఘర్షణల్లో (ఇజ్రాయెల్-హమాస్ పోరును ఉద్దేశిస్తూ) పౌరులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత తీవ్రమైన, ఆందోళనకర అంశం. ఇందుకు కారకులకు శిక్ష పడాలి'' అని మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఆసుపత్రిలో మంగళవారం పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఇందులో 500 మంది మరణించినట్లు సమాచారం. అయితే, ఈ ఘటనకు ఇజ్రాయెల్ వైమానిక దాడులే కారణమని హమాస్ ఆరోపించింది. దీన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తీవ్రంగా ఖండించింది. పీఐజే ఉగ్రవాదులు ప్రయోగించిన రాకెట్ గురి తప్పి ఆసుపత్రిపై పడిందని పేర్కొంటూ వీడియోను విడుదల చేసింది. ఈ దాడిని పలు ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి.

## యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది

(మొదటిపేజీ తరువాయి)

పాటు పలువురు సింగరేణి కార్మికులు.. కిషన్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి సమక్షంలో బీజేపీలోకి చేరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు బీజేపీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది అయితే.. తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టేనని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణలో పర్యటిస్తుందని వివరించారు. డబుల్ బెడ్‌రూం పంపిణీ పేరుతో పేదలను, రుణమాఫీ పేరుతో రైతులను, మూడెకరాల భూమి పంపిణీ చేస్తానని దళితులను కేసీఆర్ మోసం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. లక్షలాది దళిత కుటుంబాలుంటే.. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే పథకం ఇచ్చుకుంటూ అందరికి ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. గిరిజనబంధు ఇస్తానని చెప్పి అది ఇంకా ప్రారంభానికి నోచుకోలేదని.. గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతం అమలు చేయాల్సిన రిజర్వేషన్లు పేపర్‌కే పరిమితమైందని దుయ్యబట్టారు. విద్యా ఉద్యోగాల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. మహిళల పొదుపు సంఘాలకు పావలా వడ్డీతో రుణాలు ఇవ్వలేదన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఎక్కడా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీని అటకెక్కించరన్నారు. విద్య, వైద్య రంగానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించారన్నారు.నేడు ఎన్నికల వేళ ఓట్లకోసం కాంగ్రెస్ నాయకులైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వచ్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది అమరవీరులు కావడానికి కారణం కాంగ్రెస్ పార్టేనని దుయ్యబట్టారు. తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు సరైన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

# వైభవంగా సాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



- రెండు మంటపాల వద్ద మహాన్నదానం

మిరుదొడ్డి, అక్టోబర్ 18, (మనం న్యూస్): మిరుదొడ్డి మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ సమితి, హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో నెలొకల్పిన అమ్మవారి పూజలు వితల రాజపున్నయ్య శర్మ ఆధ్వర్యంలో అత్యంత అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మిరుదొడ్డి గ్రామస్తులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి దుబ్బరాజోళ్ల సంపత్‌కుమార్, మండల విజయభాస్కర్‌రెడ్డి (హైదరాబాద్), కిరణ్ సాయినాథ్ (గుంటూరు) వారి సహకారంతో నూతన బస్టాండ్ వద్ద, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గ్రామం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం, సాయంకాల వేళలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతోపాటు రాత్రి పూజానంతరం భజన కార్యక్రమాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే కాబట్టి సహకరిస్తున్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన దాతలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ సమితి సభ్యులు , హిందూ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్‌కు నాయకుల సన్మానం



మిరుదొడ్డి, అక్టోబర్ 18, (మనం న్యూస్): రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ జిల్లా తెరాస పార్టీ కార్యదర్శి ర్యాకం శ్రీరాములు, అక్బర్‌పేట భూంపల్లి మండల సీనియర్ నాయకులు కూతురి నర్సింలు అన్నారు. బుధవారం మంత్రి హరీష్‌రావు నివాసంలో రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. వారి వెంట అక్బర్‌పేట ఏసుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- ఫ్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం



మిరుదొడ్డి, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫ్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. రూ.50 వేల పై బడి ఎవరైనా డబ్బులు తీసుకువెళ్తే ఎన్నికల నియమావళి ప్రకారం డబ్బులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అక్రమంగా మద్యం విక్రయాలు చేసినా గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వాంచినా వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా మద్యం, డబ్బుతోపాటు ఇతరత్రా వస్తువులను ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.

# కంపు కొడుతున్న వెలికట్ట చౌరస్తా

- ప్రయాణికులు, బాటసారులకు తప్పని ఇక్కట్లు



కొండపాక, అక్టోబర్ 18, (మనం న్యూస్): రోజూ వందలాది మంది ప్రయాణిస్తూ బాటసారులకు కూడలిగా ఉన్న వెలికట్ట చౌరస్తా దుర్గంధంతో ప్రజలను, బాటసారులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. మండల పరిధిలోని వెలికట్ట శివారు రాజీవ్ రహదారిని ఆనుకొని చేర్యాలకు వెళ్లే ప్రధాన మార్గం వెలికట్ట చౌరస్తా వద్ద డ్రైనేజీ నీళ్ల రోడ్డు పైకి రావడంతో భరించరాని దుర్గంధంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటి యజమానితో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నివాస స్థల యజమాని ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. ఇంటి యజమానికి ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని వాపోయారు. త్వరలోనే సమస్యకు పరిష్కారం ఆలోచిస్తామన్నారు.

# ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు

- కాంగ్రెస్, బీజేపీ నేతల్లో టికెట్ టెన్షన్
- అభ్యర్థుల ప్రకటనలో జాప్యం
- సమీపిస్తున్న ఎన్నికలు
- ప్రచారంలో జోరు పెంచిన కారు
- హ్యాట్రిక్ గెలుపు దిశగా వొడితల








హుస్నాబాద్,అక్టోబర్ 18,(మనం న్యూస్): కాంగ్రెస్, బీజేపీ టికెట్ ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల ప్రకటనలో జాప్యం జరుగుతుండడంతో ఎదురుచూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ తొలి జాబితాలో భాగంగా 52 మంది అభ్యర్థులను ప్రకటించగా..బీజేపీ మాత్రం అభ్యర్థుల ప్రకటనల మీనమేషాలు లెక్కిస్తూనే ఉంది. సమయం దగ్గర పడుతున్నా టికెట్ల పంచాయతీ తెగకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు పెద్ద మైనస్ అనే చెప్పాలి. చివరి నిమిషంలో ఎవరికి టికెట్ వస్తుందో ...ఎవరు బరిలో ఉంటారో తెలియక క్యాడర్ అయోమయానికి గురవుతున్నది. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు హుస్నాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రజల ముంగిటనే సీఎం కేసీఆర్ బీ-ఫారం అందజేసారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని పార్టీలు ఈ సారి ఎలాగైనా విజయం సాధించాలని పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నాయి. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా బీ-ఫారాలు కూడా పంపిణీ చేసి ముందంజలో ఉన్నది. కాంగ్రెస్ తొలి జాబితాలో భాగంగా 52 మంది అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ బీజేపీ మాత్రం ఇంకా అభ్యర్థుల ప్రకటన విషయంలో మీనమేషాలు లెక్కిస్తూనే ఉంది.

### ఎవరి కోసం ఈ నిరీక్షణ...

బీఆర్ఎస్ నుండి ఈసారి కూడా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కే ఖరారు అయ్యి, తొలి ఎన్నికల ప్రచార సభను కేసీఆర్‌కు సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ నుండి సమరశంఖం పూరించారు. ఈ సమయంలోనే అదే సభలో ప్రజల మధ్యలో ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు కేసీఆర్ బీ-ఫారం అందజేసారు. ఇక కాంగ్రెస్ నుండి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలిద్దరూ పోటీ పడుతున్నారు. ఇక బీజేపీ నుండి ముగ్గురు నాయకులు ఎమ్మెల్యే టికెట్ కోసం రాష్ట్ర మాజీ హౌజ్‌ఫెడ్ ఛైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, మంజులారెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. అయితే ఎవరికి టికెట్ వస్తుంది. ఎవరికి రాదో తెలియని అయోమయం నెలకొంది. అధిష్టానం నుండి టికెట్ కేటాయింపుకు సంబంధించి ఎలాంటి సంకేతాలు కూడా లేవు. దీంతో అందరూ స్తబ్దుగా ఉండిపోయారు. కాంగ్రెస్‌లో మాత్రం ఒక్క పొన్నం ప్రభాకర్ గౌడ్ ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లో ఉంటున్నారు.

### హుస్నాబాద్ పైనే అందరి దృష్టి...

సీఎం కేసీఆర్‌కు లక్ష్మి నియోజకవర్గమైన హుస్నాబాద్ పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. తొలి ఎన్నికల ప్రచార సభను హుస్నాబాద్ నుండే ప్రారంభించడమే కాకుండా హుస్నాబాద్ గెలుపు బీఆర్ఎస్‌కు నాంది కావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మూడు జిల్లాల కేంద్ర బిందువైన హుస్నాబాద్ నియోజకవర్గం నుండి విజయం సాధించాలని అన్ని పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఇందులో భాగంగా చాలా కాలంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు ఏదో రకంగా ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ మూడడుగులు ముందుకు ఏడు అడుగులు వెనక్కి అన్న రీతిలో వారి ఎన్నికల శైలి సాగుతూ వస్తుంది. ప్రస్తుత ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను ఢీ కొట్టేందుకు సరైన అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపేందుకు కాంగ్రెస్, బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

### కాంగ్రెస్ టికెట్ కోసం టెన్షన్ టెన్షన్...

కాంగ్రెస్ పార్టీలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నప్పటి నుండి కాంగ్రెస్‌లో కొంత ఊపు కనిపిస్తున్నా తెరపైకి మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పేరు వస్తుండటంతో టికెట్ ఎవరికి దక్కుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న పొన్నం ప్రభాకర్ ప్రతి రోజు నియోజకవర్గంలో ఏదో ఒక మండలంలో మార్నింగ్ వాకింగ్ పేరిట ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ మెనిఫెస్టో ఆరు గ్యారంటీల కార్డును ప్రజలకు అందజేసి వివరిస్తూ దగ్గర అవుతున్నారు. పొన్నం ప్రభాకర్‌కే టికెట్ వస్తుందన్న ప్రచారం ఊపందకుంది. టికెట్ వస్తే హుస్నాబాద్‌లో సోనియాగాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలలో ఏవరో ఒక్కరినైనా తీసుకువచ్చి భారీ సభను నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# సమాజంలోని సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

- టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల కె. రంగాచారి
- తొగుట మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం




తొగుట, అక్టోబర్ 18, (మనం న్యూస్): జర్నలిస్టులు సమాజంలోని సమస్యల పట్ల నిరంతరం పోరాడి ప్రజా క్షేత్రంలో ఉండాలని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల కె. రంగాచారి సూచించారు. తొగుటలో బుధవారం తొగుట ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని టియూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పెద్ది సుభాష్, ఉపాధ్యక్షులు నెల్లుట్ల రమణారావు, నాయిని సంజీవరెడ్డి, రంగదాంపల్లి శ్రీనివాస్‌లతో కలిసి రంగాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. సంఘంలో జర్నలిస్టుల వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, సమాజంలో జరుగుతున్న సంఘటనలపై స్పందించి ప్రజలకు చేరవేసే సమయంలో బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఎన్నో కష్టాలకు ఓరుస్తూ జర్నలిస్టులు ప్రజాక్షేత్రంలో వార్తల సేకరణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. టియుడబ్ల్యూజే సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి పోరాటాలు చేసి విజయం సాధించామని, సంఘం ఇచ్చే ఉద్యమాలకు జర్నలిస్టులు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. అనంతరం టియుడబ్ల్యూజే సభ్యులను తొగుట ప్రెస్‌క్లబ్ తరుపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్, ఉపాధ్యక్షులు అనిమొల్ల బాల్‌నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చెరుకు నరేష్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ లింగాల మహేష్, కోశాధికారి జూపల్లి నర్సింలు, సభ్యులు అల్వాల కృష్ణ, నాగార్జున, షఫీ, లక్ష్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు హర్షనీయం

- చిట్యాల నర్సింలు



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 18, (మనం న్యూస్): బిఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రవర్ణ పేద బిడ్డలకు, అనాథ పిల్లలకు నిజమైన విద్య అందించేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు చిట్యాల నర్సింలు తెలిపారు. బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం వాటిని డిగ్రీ కళాశాలలుగా అప్‌డేట్ చేస్తామని సీఎం ప్రకటించడం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 200 గురుకులాలు ఉంటే నేడు తెలంగాణలో వేయి గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. గురు కుల పాఠశాలల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లుగా, ఐఏఎస్, ఐపిఎస్‌లుగా ఎంపికయ్యారన్నారు. చాలా గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటిని శాశ్వత భవనాల్లోకి మార్చి విద్యార్థులకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిజిపిఏ ప్రధాన కార్యదర్శి నాయకులు శ్రీరాంల వెంక టేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఎలుక దేవయ్య, సానార్ది నర్సంగ్‌రావు, జాలి గామ నర్సింగ్‌రావు, కవిత, స్వరూప, లలిత, స్వప్న, ఎల్లయ్య, శ్రీనివాస్, బాబు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలు

- పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 18, (మనం న్యూస్): సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట సిపి శ్వేత తెలి పారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదన్నారు. అవసరమైతే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలన్నారు.

# దామోదర్‌రెడ్డికి టికెట్‌ను వెంటనే ప్రకటించాలి

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్18(మనం న్యూస్): సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి వెంటనే టికెట్‌ను ప్రకటించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్టీకి నిబద్ధతతో గత 40సంవ్సరాల నుండి 5పర్యాయలు శాసనసభ్యులుగా గెలిచి మరియు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన కూడా ఇతర పార్టీల వారు ఆహ్వానించిన వెళ్లకుండా 1984, 1994 పార్టీ తరుపున ఒకే ఒక్క శాసనసభ్యులుగా ఎన్నికైన వ్యక్తన్నారు. దామోదర్‌రెడ్డికి టికెట్‌ను ప్రకటించాలని కోరారు.

# ముచ్చటగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి

- జనగామ నియోజకవర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవాలి
- మల్లికార్జున స్వామి వారి గంగరేణి చెట్టుకు నాయకుల ముడుపు



కొమురవెల్లి, అక్టోబర్ 18, మనం న్యూస్: కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని కొమురవెల్లి చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట మండలాల బిఆర్‌ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం, సోషల్ మీడియా విభాగాల ఆధ్వర్యంలో మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, జనగామ బిఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుకొని అనంతరం గంగరేణి చెట్టుకు ముడుపు కట్టారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల విద్యార్థి విభాగం సోషల్ మీడియా విభాగం, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ మోసపూరిత మాటలు నమ్మవద్దు

- కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం
- పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఓట్లు దండుకునేందుకు వస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మొద్దని పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కుటుంబం అభివృద్ధి చెందింది తప్ప ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజల వద్దకు రాని సీఎం ఎన్నికలు ఉండడంతో ఓట్ల కోసం మళ్లీ మీ వద్దకు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టారని మండిపడ్డారు. బిఆర్ ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎందుకు అందించలేదన్నారు. తెలంగాణ ప్రజలు బిఆర్‌ఎస్, బీజేపి పార్టీలను నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మజార్ మాలిక్, శ్రీనివాస్‌రెడ్డి, గ్యాదరి మధు, గయ జుద్దీన్, రాకేష్ యాదవ్, రశీద్, రఘుపతి, అనిల్, నవాజ్, జనార్ధన్, స్వామి, చరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





ములుగు, అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో రిటర్నింగ్ ఆఫీసర్ ఐటీడీఏ పీఓ అంకిత్ తో కలిసి శాసనసభ ఎన్నికల నిర్వహణ పై పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ విధుల కోసం సిబ్బందిని నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్స్, ర్యాంపులు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తక్షణమే సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల రోజు సిబ్బంది పోలింగ్ కేంద్రాలలో బస చేయుటకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేయలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్న, ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, సీఈఓ ప్రసూనరాణి, డిపిఓ వెంకయ్య, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం తహశీల్దార్ సంధ్యారాణి, ఏపీడి, ఎంపీడీఓలు, ఎన్నికల సిబ్బంది విజయ్ కుమార్, అనిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



ఐనవోలు, అక్టోబర్ 18, (మనం న్యూస్) : ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరుగు రవీందర్, ఇల్లందుల వీరస్వామి, ఇల్లందుల కొమురయ్య, కట్కూరు మధుకర్, తాళ్లపల్లి మనోహర్ జోషి, జీడీ స్వామి, కట్కూరి రాజేష్, జీడీ పద్మ, తాళ్ళపల్లి నిరంజన్, కట్కూరి కుమారస్వామి, మాదాసు కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజమణి బెన్సన్ , గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్టల సుధీర్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, శేఖర్, శ్యామ్, అరుణ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ సీనియర్ నాయకులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 18, (మనం న్యూస్): రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఊళ్లేంగుల వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు బుర్ర యాదగిరి, జలగం కొమురుమల్లు, ఊళ్లేంగుల ఎల్లయ్య, గాడిపెల్లి యాకయ్య బుదవారం పార్టీలో చేరగా రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి బిఅర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కో ఆప్షన్ అశ్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్, అక్టోబర్ 18, (మనం న్యూస్) : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిల్మిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22 వ తేదీ లోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్ఓకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ , ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు: బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## కాంగ్రెస్ మహిళా డిక్లషన్ మహాసభకు నాలుగు మండలాల యూత్ నాయకులు



ములుగు, అక్టోబర్ 18, (మనం న్యూస్) : కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్ రవిచందర్ పిలుపు మేరకు నాలుగు మండలాల బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వసంత శ్రీను ఆధ్వర్యంలో నాలుగు మండలాల యూత్ నాయకులు తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట నాయకులు బుధవారం ములుగు జిల్లా రామప్ప రామానుజపురం లో జరిగే రాహుల్ గాంధీ మహా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ రాకతో బిఆర్ఎస్ నాయకులకు వణుకు పుడుతుంది సీతక్క ని గెలిపించుకుంటాం ములుగు గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరావేస్తాం అని నాలుగు మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీను అన్నారు. సీతక్క పేదల పెన్నిధి, సీతక్క నిత్యం ప్రజలలో ఉంటున్నారు ప్రజల కష్టాలలో భాదలు తీరుస్తుంది సీతక్క గెలుపు కోసం నాలుగు మండలాలు తిరుగుతూ యూత్ నాయకులతో మాట్లాడుతూ సీతక్క గెలుపుకై కష్టపడుతామన్నారు.

# కోనాపురంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎన్నికల ఇంచార్జ్ బిఆర్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి..



చెన్నారావుపేట, అక్టోబర్ 18, (మనం న్యూస్): చెన్నారావు పేట మండలంలోని కోనాపురం గ్రామంలో బుధవారం గ్రామ అద్యక్షుడు దొంగల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ మండల కన్వీనర్ గ్రామ ఎన్నికల ఇంచార్జ్ బుర్రి తిరుపతి హాజరై మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కషి చేసి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం కషి చేయాలని కోరారు. అలాగే అంతర్గత గొడవలు ప్రక్కకు పెట్టి గ్రామంలో పార్టీ అభి వద్ధికి కషి చేయాలని విజ్ఞప్తి చేసారు. కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని, అభివద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు కషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత సారంగం, ఎంపిటీసీ మహేందర్, బాణపురం రాజేందర్, బాబురావు, వార్డ్ సభ్యులు చిలువేరు రవి, పురం బసవయ్య, సొసైటీ డైరెక్టర్ అనుముల రవి, మాజీ సర్పంచ్ కాసుల తిరుమలేష్, మాజీ ఎంపిటిసి ఈదుల నర్సయ్య, నర్సింహ రెడ్డి, రాజేశ్వర్ రావు, హరనాథ్, బద్రయ్య, పరికి అనిల్, రంగా రావు, నవీన్, కుమారస్వామి, స్వామి, ఐలుమల్లు, రవి, దొంగల రమేష్, రాజవీర్, శ్రీను, నర్సయ్య, చిన్న రాజేశ్వర్ రావు, నరేశ్, రంజిత్, చిన్న రాజు, శ్రీను, చంద్రయ్య, మల్లయ్య, ఎర్ర రాజు, శశి కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- రాయపర్తి మండలం పెరికేడ్ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, అక్టోబర్ 18, (మనం న్యూస్): బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాఅని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం, రాయపర్తి మండలం పెరికేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పర్వతగిరి మంత్రి ఇంటివద్ద సమావేశమయ్యి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బిఅర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరోసారి బిఅర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సమస్యలను తీర్చే బాధ్యత తనదేనన్నారు. కార్యకర్తల కుటుంబంలో సభ్యుడిగా అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహసీల్దార్



నర్మెట్ట, అక్టోబర్ 18, (మనం న్యూస్) : మండలంలోని పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను తహసిల్దార్ మున్ననూరి వెంకన్న తన సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా నర్మెట్ట ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల కోసం నిర్మాణం చేపట్టిన ర్యాంపును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా ఏఎంఎఫ్ పనులపై ఆరా తీశారు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లు సైతం తక్షణం పూర్తి చేయాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై సాయి బాబా, ప్రత్యేక ఏఈ నాగభూషణం, పిఆర్ఏఈ ప్రదీప్, కారోబార్ చిర్ర వెంకటరెడ్డి, పంచాయతీ సిబ్బంది ఇస్లావత్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల పరిసరాలు పరిశీలిన

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



పాలకుర్తి, అక్టోబర్ 18, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల, జూనియర్ కాలేజ్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, శిక్షణ తరగతులను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు స్ట్రాంగ్ గ్రూప్ భద్రతా చర్యలు, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్ కు సూచనలు ఇచ్చారు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించుటకు మాస్టర్ ట్రేడర్స్ ను సిద్ధంగా ఉంచాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు, మండలంలోని తొర్రూరు గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు, నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పన ర్యాంపులు త్రాగు నీరు, టాయిలెట్, విద్యుత్, తదితర సౌకర్యాలు అన్నిటిని తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి తోపాటు పాలకుర్తి రిటర్నింగ్ అధికారి (అదనపు కలెక్టర్) రోహిత్ సింగ్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి టి వెంకటేశ్వర్లు, నాయబ్ తహసిల్దార్ (ఎలక్షన్) రామరావు, మండల గిర్ధవార్ తదితరులు ఉన్నారు.

## మహాలక్ష్మిగా భద్రకాళి అమ్మవారు



వరంగల్ కల్చరల్, అక్టోబర్ 18, (మనం న్యూస్): వరంగల్ నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో అమ్మవారి నవరాత్రి మెత్సవములు నాలుగో రోజుకు చేరాయి నాలుగో రోజు కార్యక్రమంలో ఉదయం 4 గంటలకు అర్చకులు నిత్యాహనం నిర్వర్తించి అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించడానికి అంగీకార ప్రార్థన జరిపారు సూచన వచ్చిన అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించారు. అమ్మవారిని ఉదయం సూర్యప్రభ వాహనం మీద, సాయంకాలం హంస వాహనం మీద ఊరేగింపు జరిపారు. ఉదయం సూర్యప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలము హంస వాహనంపై బ్రహ్మీ మాతగా అలంకరించి ఊరేగించారు. సూర్య ప్రభ వాహనం మీద సావిత్రిగా



ఊరేగుతున్న అమ్మవారిని దర్శించిన వారికి ధర్మ శుద్ధి ఏర్పడుతుందని హంస వాహనం మీద బ్రహ్మీ మాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల మేధోశక్తి కలుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అన్నారు. అమ్మవారిని దర్శించుకో వడానికి వచ్చిన భక్తులకు ఆలయ ఈఓ శేషు భారతి అన్ని ఏర్పాట్లు చేశారు. కర్నాటక సంగీతం, హిందుస్తానీ సంగీతం, కూచిపూడి నత్యాలు అహల్లాదపరిచాయి. హరికథ, భగవద్గీత శ్లోకములు భక్తులను అలరింప చేశాయి. ఉదయం నుండి సాయంకాలం వరకు అమ్మవారి ఆలయం భక్తులతో కళకళలాడింది.

## నగదుతోపాటు బతుకమ్మ చీరలు పట్టుకున్న పోలీసులు




హసన్‌పర్తి, అక్టోబర్ 18, (మనం న్యూస్): హసన్‌పర్తి మండలంలోని ఎర్రగట్టు అంబాలకు వెళ్లే దారిలో బుధవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపి, కమలాపూర్, ఎలకతుర్తి ఇన్స్పెక్టర్‌ల ఆధ్వర్యంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా డీసీఎం వ్యాన్‌లో ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు, 23 బతుకమ్మ చీరలను పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ గోపి తెలిపారు. అనంతరము డీసీఎం వెహికిల్ డ్రైవర్ ను విచారించగా డబ్బులు బతుకమ్మ చీరలు కొత్తపల్లి సర్పంచివి అని తేలడంతో సర్పంచ్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఈ దాడులు పోలీసులతో కలిసి స్పెషల్ ఎలక్షన్ టీం ఫ్లయింగ్ టీం కలిసి సోదాలు నిర్వహించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కారుతోనే నర్సంపేట సమగ్రాభివృద్ధి సాధ్యం

- పార్టీలోకి వస్తూనే ఉంటారు పోతూనే ఉంటారు వారితో పార్టీ కి నష్టం ఏమిలేదు
- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు



చెన్నారావుపేట, అక్టోబర్ 18, (మనం న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సిపిఎం, ఎంసిపి, కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్ఎస్ పార్టీలు 60 సంవత్సరాలు నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కొనసాగారు. వీరి ప్రభుత్వ హయాంలో అభివద్ధి మాత్రం అంతంత మాత్రమే చేశారని ఈసారి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తే నర్సంపేటలో విద్య, వైద్యం కొసం అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రతి మండల కేంద్రంలో 50 పడగల ఆసుపత్రిని, ప్రభుత్వ జూనియర్ కాలేజీని, ప్రజా రవాణా కోసం మెరుగైన రోడ్లు, రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, మండల కేంద్రాలలో ఏర్పాటు చేస్తామని నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం సహాయంతో కేంద్రీయ విద్యాలయాలయం, వరంగల్ టు పాకాలకు జాతీయ రహదారి నిర్మిస్తామని కేంద్రంలో మరోసారి భారతీయ జనతా పార్టీ మోడీ నేతత్వంలో అధికారంలోకి రావడం ఖాయం కాబట్టి కేంద్ర నిధులు భారీగా తీసుకువచ్చి అభివద్ధి చేస్తామని దేశంలోనే నర్సంపేట నియోజకవర్గంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఇటీవల కొంతమంది నాయకులు భారతీయ జనతా పార్టీలోకి వచ్చి తిరిగి వేరే పార్టీలోకి వెళ్లిన వాళ్ల వల్ల వచ్చే నష్టమేమీ లేదని కార్యకర్తలు నాయకులు పార్టీ గెలుపు కోసం ఇంకా కసిగా పనిచేస్తారని ఆయన అన్నారు. తనతో పాటు రాష్ట్ర పార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి గడ్డం ఆంజనేయులు, బుర్రి ఉమా శంకర్ దరఖాస్తు చేసుకున్నారు రాష్ట్ర పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసి పని చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వనపర్తి మల్లయ్య, కునమల్ల పథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, నూకల కష్ణ యాదవ్, అమ్రు నాయక్, మౌనిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన నర్సంపేట ఏసిపి



నల్లబెల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్): నర్సంపేట ఏసిపి పుప్పాల తిరుమల్ మరియు నల్లబెల్లి ఎస్ఐ నగేష్, కలిసి నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారక్క పేట, రుద్ర గూడెం, గుండ్ల పహాడ్, బుచ్చిరెడ్డి పల్లీ, కన్నరావు పేట మరియు ఆసరవెల్లి గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ ఎన్నికల నేపధ్యం గురించి గ్రామస్తులతో చర్చించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించినారు. శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కానిస్టేబుల్స్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాడు అడుగడుగునా వివక్ష

- 60 ఏళ్లు గోసపడ్డాం
- సమైక్యపాలనలో అరిగోసలు పడ్డ తెలంగాణ
- నేడు స్వరాష్ట్ర పాలనలో దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రం
- మరింత అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది
- పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ
- హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తాం
- రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తాం
- మల్లారెడ్డి వంటి సమర్ధవంతమైన నేత
- మల్లారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఆనాడు తెలంగాణ కోసం పోరాటం చేస్తే.. అప్పటి కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారని, రాజకీయ భిక్షగాళ్లలగా చూశారని సీఎం కేసీఆర్ అన్నారు.ఎన్నికల వేళ మాయమాటలు చెబుతూ ఓట్ల కోసం వస్తారని.. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూములు కట్టిస్తామని మేడ్చల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రకటించారు. ఆనాడు తెలంగాణలో కరెంట్ లేదు. మంచినీరు లేదని.. అడుగడుగునా వివక్ష గురయ్యామన్నారు. సమైక్య పాలకుల కాలంలో 1956లో చిన్న పొరపాటు జరిగి.. అప్పటి తెలంగాణ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గితే 58 సంవత్సరాలు కష్టాలు పడ్డామన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి అహంకారపూరితంగా.. తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకోమని అంటే.. కాంగ్రెస్ నాయకులు నోరెత్తలేదని కేసీఆర్ గుర్తుచేశారు. ఆనాడు తెలంగాణ కోసం పోరాటం చేస్తే.. అప్పటి కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారన్నారు. వాటన్నింటిని దిగమింగుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ ముందుకు సాగమన్నారు. నేడు స్వరాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామి స్థానానికి చేరుకుందన్నారు. తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే మొదటిస్థానంలో ఉందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈరోజు తెలంగాణ ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారిందని.. మరింత అభివద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ ఓ మిని భారతదేశమని.. ఇక్కడికి ఎంతో మంది పొట్టచేత పట్టుకుని వస్తారన్నారు. ఒక్క మేడ్చల్ నియోజకవర్గానికే 26000 డబుల్ బెడ్ రూం ఇళ్లు వచ్చాయని.. మల్లారెడ్డి తెలిపారన్నారు. వీటన్నింటిని ఒక్క రూపాయి తీసుకోకుండా పారదర్శకంగా పంపిణీ చేశామన్నారు. హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తామన్నారు. హైదరాబాద్‌కు వచ్చే వారు ఎక్కువ శాతం ఇక్కడే స్థిరపడుతున్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. పింఛన్లను దశల వారీగా పెంచుతామన్నారు. మల్లారెడ్డి లాంటి అనుభవం ఉన్నవాళ్లు, మంచి వాళ్లు ఉంటే మేడ్చల్ అభివద్ధి చెందుతుంది.మల్లారెడ్డి వంటి సమర్ధవంతమైన నేత మేడ్చల్ నియోజకవర్గానికి కీలకమని.. ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వాదించాలని కేసీఆర్ ప్రజలను కోరారు. నేడు ఎన్నికల వేళ మాయమాటలు చెబుతూ వస్తారని.. వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆచితూచి అడుగు వేయాల్సిన సమయం వచ్చిందని.. ఆపద మొక్కులు మొక్కే వారిని నమ్మొద్దని కేసీఆర్ కోరారు. సమైక్యపాలనలో అరిగోసలు పడ్డ తెలంగాణ.. నేడు స్వరాష్ట్ర పాలనలో దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారింది. ఆనాడు తెలంగాణ కోసం పోరాటం చేస్తే.. అప్పటి కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారు. ఈరోజు తెలంగాణ ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారింది. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ ఓ మినీ భారతదేశం. హైదరాబాద్‌కు వచ్చే వారు ఎక్కువ శాతం ఇక్కడే స్థిరపడుతున్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రానికి తలొగ్గి.. తలకాయలు గంగిరెద్దుల్లా ఊపితే 58ఏళ్లు గోసపడ్డామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధ్వజమెత్తారు. మేడ్చల్ నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిని మరోసారి గెలిపించాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు నమస్కారాలు. రంగారెడ్డి జిల్లాగా ఉన్న ఈ ప్రాంతాన్ని పరిపాలన సంస్కరణలో భాగంగా మేడ్చల్ జిల్లాగా చేసుకున్నాం. మంచి కలెక్టరేట్ నిర్మాణం చేసుకున్నాం. నేను స్వయంగా ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రమే ఏర్పాటు కాకపోతే.. పోరాటమే చేయకపోతే మేడ్చల్ జిల్లా వచ్చేది కాదు. నేను ఒక్కటే మనవి చేస్తున్నా. మేడ్చల్ నియోజకవర్గంలో ఉండే ఓటర్లు, కార్యకర్తలు చైతన్యవంతులు. రాజకీయాలను అనునిత్యం గమనిస్తుంటారు. 20-22 ఏళ్ల కిందట ఉద్యమం ప్రారంభించిననాడు అందరూ నవ్వులాటగా చూశారు. తెలంగాణ అయ్యేదా జరిగేదా అని మాట్లాడారు' అని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు.

## దయాకర్‌రావు గెలుపునకు బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి, అక్టోబర్ 18, మనం న్యూస్ : మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకు బుధవారం మంత్రి స్వగ్రామమైన పర్వతగిరిలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు వీరమల్ల వెంకటేశ్వర్లు, ఎఫ్ఎస్సిఎస్ మాజీ డైరెక్టర్ రావుల భీమన్న, మాజీ వార్డు సభ్యుడు బొబ్బల గోపాల్, విశ్వ బ్రాహ్మణ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దోజు రమేష్, ముదిరాజు సంఘం ఉపాధ్యక్షుడు గంట శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు వీరమల్ల రామాంజనేయులు, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు వాసూరి వీరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసూరి సోమయ్య, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ముత్యం సైదులు చేరారు. వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి అందరికీ అండగా ఉంటానని తెలిపారు.

## ఎన్నిక నియమాలు అన్ని రాజకీయ పార్టీలు తప్పక పాటించాలి



తుంగతుర్తి, అక్టోబర్ 18, (మనం న్యూస్): రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మడల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈమేరకు కుల మత ప్రాంత వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఓటర్లను మద్యం నగదు కానుకల పంపిణీ ద్వారా ప్రలోభాలకు గురి చేయవద్దని సూచించారు. ప్రచార సమయంలో ర్యాలీలు బహిరంఘ సభల కోసం సంబంధిత అధికారుల అనుమతులు పొందాలన్నారు. అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ వాహనాలను ఎన్నికల సంబంధిత ఎలాంటి కార్యక్రమాలకు వినియోగించరాదన్నారు. ఈసమావేశంలో డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ గురించి ఈవీఎంల రాండమైజేషన్ గురించి వివరాలు తెలియచేసి ప్రతినిధుల అందరి సమక్షంలో గోదాం తుంగతుర్తి పరిశీలన చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తహసిల్దార్ యాదగిరెడ్డి, డిప్యూటి తహసిల్దార్ హరిచంద్రప్రసాద్, మండల పరిధిలోని వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు



నాగారం, అక్టోబర్ 18, (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమ చేపట్టటం తమ అదృష్టంగా బావిస్తున్నామని దాతలు నోముల కొమురెల్లి- రేణుక, కుమారస్వామి-పద్మ దంపతులు అన్నారు. బుధవారం దేవిశరన్నరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తృతీయ వారికోత్సవ సందర్బంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గా మాత విగ్రహాలవద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 500మంది భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, చిత్తలూరి యాదగిరి, బండగొర్ల ఎల్లయ్య, బోయిని లింగమల్లు, ఈరేటి అంజయ్య, బొమ్మగాని నాగయ్య, ఎల్లయ్య, శ్రీను, సోమన్న, ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు పిడమర్తి రవికి తుంగతుర్తి కాంగ్రెస్ టికెట్‌ను కేటాయించాలి



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 18, (మనం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు ఉస్మానియా యూనివర్సిటి ఓయూ జేఏసీ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించాలని మాదగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్ బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిడమర్తి రవిని ప్రకటిస్తే గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగాఉన్నారని తెలంగాణ ఉద్యమకారుడిగా ఓయూ జేఏసీ ఫౌండర్ ఛైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడికి కాంగ్రెస్ పార్టీ అదిష్ఠానాన్ని టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తుంగతుర్తి నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

## ఝాన్సీరెడ్డిని ఆదరిస్తున్న పల్లెల ప్రజలు



పాలకుర్తి, అక్టోబర్ 18, మనం న్యూస్ : మండలంలోని ఈర వెన్ను, గూడూరు గ్రామలలో గడప గడప కు కాంగ్రెస్ పల్లె పల్లె కు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామాలలో మహిళలు మంగళ హారతులతో, కోలాట ఆటపాటలతో ఘన స్వాగతంతో ఆదరించారు. గూడూరు గ్రామంలో గ్రామ దేవత కనకదుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించన అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వనిదేనని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన వారందరికీ ఆరు గ్యారెంటీ లు అమలు చేయడంతో పాటు, వారి ఆర్థిక అభివద్ధికి కషి చేస్తామన్నారు. తొమ్మిది సంవత్సరాలు మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే 45 రోజులు నాకోసం మీరు కష్టపడండి, రాబోయే ఐదు సంవత్సరాలు మీకోసం నేను కష్టపడుతానని, ఎమ్మెల్యేగా వచ్చే జీతాన్ని నియోజకవర్గం అభివద్ధి కోసమే ఉపయోగిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుండి సైనికులుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంగళరావు, నిరంజన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, గ్రామ శాఖ అధ్యక్షులు సోమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమన్న, మాజీ ఎంపీటీసీ సతన్న, మాజీ సర్పంచ్ బుచ్చమ్మ - సత్తి రెడ్డి, అశోక్, రవి, మాహేందర్, రమేశ్, రాము, సురేశ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మురళీకృష్ణ

వర్ధన్నపేట, అక్టోబర్ 18, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల 2023 లొ భాగంగా ధర్మ సమాజ్ పార్టీ మూడున్నర కోట్ల మంది బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజల తరపున అగ్రకుల పార్టీలకు అభిముకంగా ఎన్నికల యుద్ధంలో నిలవనుంది. తెలంగాణాలోని అన్ని అసెంబ్లీ స్థానాలకు అనగారిన వర్గాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను మొదటి విడతగా 53 మందిని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రకటించారు, అందులో బాగంగా వర్ధన్నపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా రోడ్డ మురళీకష్ణని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మురళీకష్ణ మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్‌కి కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 7 శాతం లేని అగ్రకుల బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీల దుష్ట వైఖరి, కుటిల రాజకీయాలను, మోసపూరిత హామీలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అన్నారు. 93 శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ ల తరపున ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. సబ్బండ కులాల ప్రాంతీయ పార్టీ ధర్మ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు కట్కూరి సునీల్, దామెర శ్రావణ్, గాదె పూర్ణచందర్, బర్ల నగేష్, గరే వెంకటస్వామి, దామెర అరుణ్, తుళ్ల హరీష్, చిర్రా ఎల్లయ్య తదితరులు పాల్గొనారు.



## సరియైన పత్రాలు లేని సిఎంఎస్ వాహనం సీజ్


- కోమళ్ళ టోల్‌గేట్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్న కోటి 37 లక్షల 50 వేల నగదు సీజ్



రఘునాథపల్లి, అక్టోబర్ 18, మనం న్యూస్ : మండలం కోమళ్ళ టోల్‌గేట్ వద్ద బుధవారం సాయంత్రం రూ ఒక కోటి 37 లక్షల 50 వేలు నగదును రఘునాథపల్లి పోలీసులు సీజ్ చేశారు. స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, తొర్రూర్ ఎస్బిఐ బ్యాంకుల నుండి సిఎంఎస్ వాహనం ఇంచార్జ్ మురళీధర్ రెడ్డి సహా సంబంధిత వాహనం ఎస్కార్ట్ సిబ్బంది ఈ నగదును జనగామ జిల్లా బ్యాంకుకు సిఎంఎస్ వాహనంలో తరలిస్తుండగా సర్రైన క్యూఆర్ కోడ్ లేనందున సీజ్ చేశారు. ఎన్నికల నియమావళి అనసరించి బ్యాంకర్లు క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే నగదును చెస్ట్ బ్యాంకు గానీ, చెస్ట్ బ్యాంకు నుండి ఇతర బ్యాంకులో గానీ తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే, సరైన పత్రాలు, క్యూఆర్ కోడ్ లేని కారణంగా పోలీసులు సీజ్ చేశారు. అనంతరం ఎలక్షన్ కమిషన్ నియమించబడిన స్థానిక స్క్వాడ్‌కు ఈ వాహనాన్ని అప్పగించారు. నగదు సీజ్ చేసిన వారిలో రఘునాథపల్లి రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రఘుపతి, స్టేషన్ ఘన్‌పూర్ ఎస్సై హరికష్ణ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబంధనల అనుసరించి క్యూఆర్ కోడ్ వివరాలు లేని కారణంగా సిఎంఎస్ వాహనాన్ని సీజ్ చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ వాహనం జనగామలోని త్రీ మెన్ కమిటీ కి అప్పగించడం జరుగుతుందని ఏసిపి తెలిపారు.

## ఇందిరాకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

రఘునాథపల్లి, అక్టోబర్ 18, మనం న్యూస్ : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ని ప్రకటించగా తొలిసారి నియోజకవర్గమునకు వచ్చిన సింగపురం ఇందిర కు బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిడిగొండ వద్ద స్వాగతం పలుకగా అనంతరం రఘునాథపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గోవర్ధనగిరి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా నాయకులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, అధికార ప్రతినిధి జీడికంటి రాజ్ కుమార్, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, స్థానిక ఎంపీటీసీ పేర్నె ఉషా రవి, గూడెల్లి శిరీష సురేష్, కోఆప్షన్ మెంబెర్ ఎండి షబ్బీర్ మియా, మహిళా నాయకురాలు పెండ్లి లావణ్య, విజయ మేరీ, నాయకులు గొల్లూరి పద్వి, అశోక్, వెంకటేష్, జెరిపోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మీడియా కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



ఎల్బీనగర్ అక్టోబర్ 18, (మనం న్యూస్): సరూర్ నగర్ మండలం ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్ గా నియామకమైన శ్రీకాకొల్ల రాజు గుప్తని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ ఏ బాధ్యతలు తీసుకున్న నిర్వహించిన ఆ పని పట్ల అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



ఎల్బీనగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): చైతన్యపురిలోని ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సద్గున్ పాతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ భారతదేశంలోని అతిపెద్ద టాయ్ ట్రైన్ నేపథ్య రెస్టారెంట్ ప్లాట్ ఫామ్ 65 చైతన్యపురి బ్రాంచ్ రెండవ వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెస్టారెంట్‌ను విశ్వసిస్తూ వచ్చిన పోషకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులను ప్రశంసించారు. ప్రత్యేక ప్రయోజనాలు కలిగిన ప్రీమియం మెంబర్ షిప్ కార్డును కస్టమర్లకు అందజేయడం జరిగిందన్నారు. విధేయ కస్టమర్లకు 200 సభ్యత్వ కార్డులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్లాట్ ఫాం 65 మెంబర్షిప్ కార్డు జీవితకాలం చెల్లుబాటు అయ్యే వారికి ప్రతిసారి బిల్లుపై 15 శాతం తగ్గింపు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగుల గననీయమైన సహకారాన్ని గుర్తించి ప్లాట్ ఫామ్ 65 వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, కార్పొరేట్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ చీఫ్ సురేష్ సమక్షంలో వారికి బహుమతులను అందజేయడం జరిగింది.

## ఎమ్మెల్యే పెద్ది చేసిన అభివృద్ధికి ముగ్ధుడనై బిఆర్ఎస్‌లో చేరాను

నల్లబెల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్) : నర్సంపేట ప్రాంతాన్ని దశ దిశలో అభివద్ధి బాట పట్టించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలకు ముగ్ధుడనై నల్లబెల్లి మండల కేంద్రంలోని అర్షనపల్లి గ్రామపంచాయతీ పరిధి నుండి ఎమ్మెల్యే పెద్ది సమక్షాన బారాస పార్టీలో చేరినట్టు జనగాం నాగేశ్వరరావు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ముందు తెలంగాణ భౌగోళిక పరిస్థితులు చాలా దు ర్భరంగా ఉండేవని పోరుబాట పట్టి తెలంగాణ సాధించుకున్న తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి తర్వాత తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివద్ధి బాట పట్టి భారతదేశంలోనే అగ్రగామిగా విలసిల్లుతున్నదని, మళ్లీ అభివద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డిని ఈ ప్రాంతానికి మరో సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ని గెలిపిస్తే తెలంగాణ అభివద్ధి దశ దిశల పయనిస్తూ బంగారు తెలంగాణ వైపు బాటలు పడతాయని అన్నారు.

# కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు మోసపోయారు

- వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు





హుజూర్‌నగర్/మేళ్ళచెర్వు/మఠంపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పుతారని తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, మేళ్ళచెర్వు, మఠంపల్లి మండలాల పరిధిలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి బుధవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్దపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన అనుచరులతో భూకబ్జాలకు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులే సైదిరెడ్డి అవినీతిని విబేధిస్తూ అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనాయకులు ఐలవెంకన్నగౌడ్, పశ్య వెంకట్‌రెడ్డి, పులిచింతల వెంకట్‌రెడ్డి, కుందారపు చంద్ర, జక్కుల శంభయ్య, ఐల సత్యనారాయణ, అంజయ్య, కాశయ్య, రాతికింది ధనమ్మ, వీరస్వామి, మల్లేష్, నర్సింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌లు, మేళ్ళచెర్వు మండలం నుండి బేత రామిరెడ్డి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మఠంపల్లి మండలం పెద్దవీడు సర్పంచ్ సయ్యద్ బీబీ కుతూబ్ వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సాముల శివారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, కాంగ్రెస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్ కుమార్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, రాజానాయక్, నాయకులు జక్కుల మల్లయ్య, యడవెల్లి వీరాబాబు, కోలపూడి యోహాన్, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, బంటు సైదులు, ఎస్‌కే. సైదా, ఉద్దండు, ఫరీద్, మేళ్ళచెర్వు జెడ్పీటీసీ శాగంరెడ్డి పద్మాగోవింద్‌రెడ్డి, ఓబీసీ చైర్మన్ రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వర్కిగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వెంకటరామపురం యువజన సంఘం నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## దసరా పండుగను మరింత సంబరంగా మార్చేందుకు జీ తెలుగులో




సూర్యాపేట టౌన్, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఈ దసరా పండుగను మరింత సంబరంగా జరుపుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభిమానించే జీ తెలుగు చానెల్ సిద్దమైనట్లు బుధవారం ఒక ప్రకటనలోతెలిపింది. ఈ నెల 22 ఆదివారం సాయంత్రం 6గం. దసరా కలిసుందాం రా.. అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రేక్షకుల ముందుకు వస్తుందని పేర్కొన్నారు. ప్రముఖ నటీనటులతో సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా ఈ పండుగ వీక్షకుల హృదయాలను హత్తుకునే క్షణాలు, మైమరిపించే వినోదం నిండే విధంగా కార్యక్రమం జరుగనుందని తెలిపారు. వెండి తెర, బుల్లితెర ప్రముఖ నటీనటులంతా ఒకే చోట చేరి జరుపుకోనున్న ఈ ఉత్సవం విజయానికి ప్రతీక అయిన విజయదశమి మరింత ప్రత్యేకంగా మారుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వెండితెర నటీనటులు జయప్రద, రాశి, సంఘవి, ప్రేమ, యమున, ఆమని, ముఖ్యఅతిథిగా మాస్ మహరాజ రవితేజ పాల్గోనన్నున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రేక్షకులంతా చూసి ఆదరించాలని కోరారు.

## నూతన బహుజన సమాజ్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన వట్టె జానయ్య



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 18, (మనం న్యూస్): సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండల పరిధిలోని బీబీ గూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ నూతన కార్యాయాలన్ని బుధవారం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి మండలం కీలమైందని, పార్టీ క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువగా ఉండేందుకు ఈ కార్యాలయాలు వినియోగంలో ఉంటాయని పేర్కొన్నారు. తర్వలో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిఎస్పీ విజయఢంకాను మోగించడం తథ్యమని జోస్యం చెప్పారు. అనంతరం పిల్లల మర్రి ఆరెగూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 200 మందిని బిఎస్పీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుంకరబోయిన రాజు, సురేష్ యాదవ్, చాంద్ పాషా, శ్రీశైలం, జానయ్య, రాగం సైదులు, నాగయ్య, మధు, వెంకటేష్, తదితరులు పాల్గోన్నారు.

## వివాహం కాలేదనే మనస్థాపంతో వ్యక్తి మృతి



పెన్‌పహాడ్, అక్టోబర్ 18, (మనం న్యూస్): 53 సంవత్సరాలు దాటిన వివాహం కావడంలేదనే మనస్థాపంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లింగాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తడకమళ్ళ మధుకూమార్‌కు 53 సంవత్సరాలు దాటిన పెళ్లి కాలేదని బెంగతో తన సొంత పెద్దన్న యాదగిరి లక్ష్మీ నర్సింహతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనంతరం తను ఉంటున్న ఇంట్లో పై కప్పులో ఉన్న ఇనుప రాడ్డుకు తాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడు తన చావుకు ఎవరు కారణం కాదని, జీవితం మీద విరక్తితోనే చనిపోతున్నానని సూసైడ్ నోట్ రాసి చనిపోయాడు. ఈ ఘటనపై సోదరుడి పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై వెంకటరత్నం తెలిపారు.

# బీఆర్‌ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోవాలి

- రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారందరికి ఇండ్లు ఇప్పిస్తా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధిత నిరుపేదలందరికి ఇండ్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలోని 24వ వార్డు చింతల బజార్‌లో బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పర్యటించి ఇండ్లు కోల్పోయిన బాధితులతో మాట్లాడారు. తెలంగాణలో మళ్ళీ బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇండ్లు కోల్పోయిన ప్రతిఒక్కరికి ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతిఇంటికి అందుతున్నాయని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు పట్టించుకోవద్దని బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, తండు సాయిరాం, సోమగాని ప్రదీప్, జక్కుల శంభయ్య, గోపినాథ్‌రెడ్డి, వీరారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేష్, నర్సింహరావు, చంటి, నరేందర్‌లు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరికలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో హుజూర్‌నగర్, మేళ్ళచెర్వు, గరిడేపల్లి, నేరేడుచర్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువ కప్పిన అనంతరం ఆయన మాట్లాడుతూ. వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే నని పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవిలపై ఇంటెలిజెన్స్ డేగ కన్ను



సూర్యాపేట, అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): బ్యాంకు లావాదేవిలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని విడియో కాన్ఫిరెన్స్ హాలులో జిల్లా ఇంటిలిజెన్స్ కమిటీ సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవిలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీకి తెలిపారు. లావాదేవిల పరిశీలనకై ఎస్‌బిఐ, కెనెరా, యూనియన్, ఎపిజివిబి వంటి బ్యాంకులకు సంబంధించిన సిబ్బందితో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అధిక మొత్తంలో డబ్బును డిపాజిట్ చేయడం, ఇతర బ్యాంకుల నుండి విత్‌డ్రా చేయడం వంటివి చేపడితే వెంటనే ఇంటిలిజెన్స్‌కు తెలియజేయాలని, ఇన్‌కాంట్యాక్స్ అధికారులు అనుమానం ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలను నిర్వహించాలని జిల్లాలో ఏడు ఇంటర్‌పోస్టులు, చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు 24 గం. విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులు చూడాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు గల నాలుగు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ పరిసరాల చూట్టు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా కౌంటింగ్ నిర్వాహణకు విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు ప్రవేశం, భారి కేడ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డిసిఓ శ్రీధర్, సిటిఓ యాదగిరి, డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డీఎస్పీ నాగభూషణం, సివిల్ సప్లై డిఎం రాంపతి నాయక్, ఆర్‌డీఓ వీర బ్రహ్మాచారి, ఎమ్మార్వో శ్యాంసుందర్‌రెడ్డి, తదతరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 18, (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేదలందరికి ఉపాధి, ఇండ్లు కాలువల ద్వారా వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాయని, బిఆర్‌ఎస్ పాలనలో అవినీతి కుంభకోణంలో మునిగిపోయి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండల పరిదిలోని దురాజ్‌పల్లికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు 150 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడే పుట్టి పెరిగిన నాకు ఇక్కడి సమస్యలపై అవగాహన ఉన్నదని, మీ ప్రాంత బిడ్డనైన నాకు సూర్యాపేట ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి మన ప్రాంతాన్ని పాలిస్తున్న నాయకులకు ఇక్కడి ప్రజలు బైబై చెప్పాలని అన్నారు. సంక్షేమం వైపు కాంగ్రెస్ ఉందని, మంత్రి జగదీష్‌రెడ్డి అనుచరులు, బిఆర్‌ఎస్ నాయకులకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. రెండు ఎకరాలు ఉన్న మంత్రికి నేడు 5వేల కోట్లు ఎలా వచ్చాయని ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజల సోమ్మును దోచుకున్న మంత్రి ఓట్ల కోసం అడిగేందుకు సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోదాల రంగారెడ్డి, పెద్దిరెడ్డి రాజా, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిఆర్‌ఎస్




సూర్యాపేట టౌన్, అక్టోబర్ 18, (మనం న్యూస్): రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిఆర్‌ఎస్ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విగ్నేశ్వర ఫంక్షన్ హాలులో శిక్షణ తరగతులలో భాగంగా ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణిచివేత ఉన్నంత కాలం కమ్యూనిజం అజేయంగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్‌ను మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారమన్నారు. సిఎం కేసిఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామిలను నేరవేర్చలేకపోయారని, కానీ ఇప్పుడు ఎన్నికల రానున్న తరుణంలో మరోక సారి కొత్త హామిలను ఇస్తు ప్రజలను మోసం చేస్తున్నారని, దీనిని ప్రజలంతా గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, మట్టిపెల్లి సైదులు, కోటగోపి, యాదగిరి, వెంకటేశ్వర్లు, శేఖర్‌రావు, శ్రీరాములు తదితరులు పాల్గోన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ధూళిపాల శ్రీనివాస్



హుజూర్‌నగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఫట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు కొండా దేవయ్య ఉత్తర్వులు జారీ చేసి బుధవారం హైదరాబాద్‌లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడె దూడల పంపిణీ



తిరుమలగిరి, అక్టోబర్ 18, (మనం న్యూస్): మండల పరిధిలోని వెలిశాల అడ్డ రోడ్డులో పది మంది రైతులకు రెండు కోడెదూడల చోప్పున జై బంజార గోశాల ఆధ్వర్యంలో రాష్ట గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి రైతు వెన్నుముఖ లాంటివాడని, వ్యావసాయ రంగంలో ఆదుకోవ డం, బరోసా కలిపించడం రైతులకు పశు సంపదను అందించడానికి కోడె దూడలను అందిస్తున్నట్లు తెలిపారు. గోవుల పెంపకంతో పేడ మూత్రం ద్వారా సేంద్రియ పద్దతిలో రైతులు పంటలు పండించుకుని అధిక దిగుబడిని పొందవచ్చునని, పెట్టిసైడ్స్ వాడటం వల్ల భూసారం దెబ్బతిని రానున్న తరాలకు విషపూరిత నేలను అందించనవారమవుతామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దుర్గం రోజా, సర్పంచ్ వీరయ్య, వార్డు మెంబర్, గోశాల ప్రతినిధులు దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## శ్రీ మహాలక్ష్మిదేవి అలంకరణలో అమ్మవారు



హుజూర్‌నగర్, అక్టోబర్18, (మనం న్యూస్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ దేవాలం యలో బుధవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవిగా అలంకరించి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహిం చారు. ప్రధాన అర్చకులు నరగిరినాథుని రంగబట్టాచార్యలు ఆధ్వర్యంలో నిర్వహిం చిన పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బాచిమంచి కొండయ్య-అనంతలక్ష్మి దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. సరస్వతి దేవాలయంలో పట్టణంలోని టీచర్స్ కాలనీలో వెంచేసి ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయంలో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవి గా అలంకరించి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి దయనంద్, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్లు ఇస్తానన్న హామీ ఏమైంది

- పేదలను మోసం చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డికి గుణపాఠం తప్పదు
- తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నాయకుడు యడ్ల విజయ్

హుజూర్‌నగర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు ఇంఛార్జ్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్ బీఆర్‌ఎస్ పార్టీని వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి కౌన్సిలర్స్‌తో కలిసి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ. 24వ వార్డు పరిధిలోని హైవే, రింగ్ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన నిరుపేదలకు ఇండ్లు ఇస్తానన్న హమీ ఇచ్చిన ఎమ్మెల్యే సైదిరెడ్డి వారిని మోసం చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నమ్మకంతో ఆయనను నమ్ముకున్న ప్రజాప్రతినిధులను, నాయకులను మోసం చేశారని, సైయూత్ పేరుతో అనేక మంది యువతను తన వెంట తిప్పుకుని పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు ఇప్పిస్తానని వారిని కూడా మోసం చేశారన్నారు. మీ హాయంలో చేసిన అవినీతి అక్రమాలు ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా చెక్ పోస్ట్ పరిశీలించిన అదనపు ఎస్పీ



తిరుమలగిరి, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ పరిధి తిరుమలగిరి పాత గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన సూర్యాపేట -జనగామ, యాదాద్రి-మహబూబాదు జిల్లాల అంతర్ జిల్లాల సరిహద్దుల చెక్ పోస్టులను జిల్లా ఎఎస్పీ నాగేశ్వర్‌రావు బుధవారం సందర్శించారు. వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్టు నందు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తనిఖీ సందర్భంగా దొరికిన మద్యం డబ్బులను స్వాధీనం చేసుకోని వివరాలను రికార్డులో నమోదు చేయాలని చెప్పారు. ప్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ టీమ్ సిబ్బందితో ఇతర అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తు అక్రమంగా మద్యం మరకద్రవ్యాలు రవాణా జరగకుండా చూడాలని ఆదేశించారు. ఆయన వెంట నియోజకవర్గ ఎన్నికల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో పట్టుబడిన నగదు



మల్లాపూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): మండలంలోని ఓబులపూర్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం ఎస్ఐ నవీన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 1లక్ష,97 వేల రూపాయలు పట్టుకోగా ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

## పట్టణ ఎంఐఎం అధ్యక్షులుగా అఫ్జల్ షరీఫ్ నియామకం




బెల్లంపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్): బెల్లంపల్లి పట్టణ ఎంఐఎం అధ్యక్షులుగా షేక్ అఫ్జల్ షరీఫ్ ని నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ పార్టీ నాయకులు వివరాలు తెలిపారు ఈ సందర్భంగా అఫ్జల్ మాట్లాడుతు పట్టణంతో పాటు నియోజకవర్గంలో పార్టీని అన్ని విధాల ముందుకు తీసుకెళ్తామని అన్నారు. తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా పదవి ఇచ్చినందుకు పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తానని ఆయన అన్నారు. తనకు పట్టణ అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు తమ అధినేతలైన అసదుదుద్దీన్ ఓవైసి, కైసరుద్దీన్ ఓవైసీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మహమ్మద్ జాకీర్, సయ్యద్ నయ్యర్, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ అక్బర్, మహమ్మద్ సుల్తాన్, షేక్ అబ్దుల్ కరీం, మహమ్మద్ ఖాజా,షేక్ ఖాజా షరీఫ్, మహమ్మద్ ముస్తఖ్, మహమ్మద్ బాబా, మహమ్మద్ షాయిద్దీన్,షేక్ అర్షద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ బ్యూటిషన్ నేషనల్ అవార్డు అందుకున్న రాధిక



వేములవాడ, అక్టోబర్ 18, (మనం న్యూస్): బెస్ట్ బ్యూటిషియన్ 2023 నేషనల్ అవార్డు ను వేములవాడ పట్టణానికి చెందిన హన్సిని హెర్బల్ బ్యూటీ పార్లర్ వ్యవస్థాపకురాలు గడప రాధిక అందుకున్నారు. ఈ సందర్భంగా అక్టోబర్ 15 న న్యూ ఢిల్లీలో జరిగిన ఆల్ అండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రదాన కార్యదర్శి డా యు. సుబ్రహ్మణ్యన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. తన ప్రతిభ ను నేషనల్ అవార్డు ను అందజేసిన నిర్వాహకులకు హన్సిక ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కెసిఆర్ చేతుల మీదుగా బీ-ఫామ్ అందుకున్న చల్మెడ



వేములవాడ, అక్టోబర్ 18, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు బుధవారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫామ్ అందుకున్నారు.ఈ సందర్భంగా బుధవారం హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో చల్మెడకు సిఎం కేసీఆర్ బీ-ఫామ్ అందజేసీ శుభాకాంక్షలు తెలియజేశారు.చల్మెడ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వేములవాడ నియోజకవర్గం ప్రజలను కోరారు. అనంతరం లక్ష్మి నరసింహ రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో వేములవాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించిన కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా ఘన విజయం సాధిస్తానని ఆకాంక్షించారు.

## బిజెపిలోకి చేరిన సంధ్యారాణి



గోదావరిఖని, అక్టోబర్ 18, (మనం న్యూస్): పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలోకి చేరారు.బుధవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం వివేకానంద ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి చేరారు. సంధ్యారాణికి కిషన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి,వివేక్ మాట్లాడుతూ సంధ్య రాణి,పోశం బిజెపి పార్టీలోకి రావడంతో రామగుండం నియోజకవర్గం పార్టీ బలోపేతనమైందని అన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- అక్టోబర్ 30వరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







పెద్దపల్లి, అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, పోలింగ్‌లో పాల్గొని మన జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి ఐటిఐ కళాశాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని పెద్దపల్లి రెవెన్యూ డివి జన్ అధికారి మధుమోహన్ ప్రారంభించారు. ఈర్యాలీ ముగింపు కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ జే. అరుణశ్రీ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 30న జరుగుతుందని, ఇందులో 18ఏళ్లు నిం డిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు చెక్ చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరులేని వారు అక్టోబర్ 30వరకు నమోదు చేసుకోవడానికి గడువుఉందని అన్నారు. జిల్లాలోని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మన జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు ఇతరులకు ఓటు ప్రాముఖ్యతపై వివరించాలని కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మధుమోహన్ ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా స్విప్ ఆక్టివిటీస్ నోడల్ అధికారి రాఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, మున్సిపల్ కమీషనర్, తహశీల్దార్, సంబంధిత అధికారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా




జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 18, (మనం న్యూస్) : ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. మంగళవారం రాత్రి ఐడిఓసి సమావేశ మందిరంలో అధనపు కలెక్టర్లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అన్నారు. సి విజిల్, సువిధ, వంటి వాటి పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అవసరమైన సామాగ్రి ముందస్తుగా సమకూర్చాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనాలు సమకూర్చాలని అన్నారు. మాడల్ కోడ్ ను ఎన్నికల కమీషన్ ఆదేశాలమేరకు అమలు పరచాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం స్విప్ కార్యక్రమంలోభాగంగా ఓటు హక్కు వినియోగంపై రూపొందించిన స్టిక్కరలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో అధనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, ఆర్డివోలు నరసింహమూర్తి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం అభివృద్ధి మక్కాన్‌సింగ్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్‌లోకి ఎన్టీపిసి మహిళా నాయకురాలు తూము పద్మ



గోదావరిఖని, అక్టోబర్ 18, (మనం న్యూస్): సామాజిక న్యాయం జరగాలన్నా, రామగుండం అభివృద్ధి చెందాలన్నా మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తోనే సాధ్యమైతుందని ఎన్టిపిసి మహిళా నాయకురాలు తూము పద్మ అన్నారు.బుధవారం ఎన్టిపిసి మహిళా అధ్యక్షురాలుతో పాటు పాలకుర్తి గ్రామానికి చెందిన యాదవ సంఘం జిల్లా నాయకులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎన్టిపిసి బిఆర్ఎస్ అధ్యక్షురాలు తుము పద్మతోపాటు పాలకుర్తి గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు మేకల నరసయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన రెండో వార్డ్ మెంబర్ దార వేణి సంజీవ్,యూత్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, కొమ్ము వికాస్, మెకల భూమయ్య మండల్ ప్రెసిడెంట్ ముక్కర శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు మెరుగు అశోక్, గ్రామ క్లస్టర్ పర్సవేణి శ్రీనివాస్ లు యాదవ సంగం గ్రామ అధ్యక్షుడు ధరవేణి సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మక్కాన్ సింగ్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాలలో మున్సిపల్ అధ్యక్షులు పాతిపెల్లి రవి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కల శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ మాహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య యాదవ్, తలారి శంకర్, వాసుదేవరావు,రావుల నారాయణా, చిలగాని రాజేష్, సంతపూరి కనకయ్య, ఉయ్యాల సత్తయ్య, మరియు యూత్ కాంగ్రెస్స్ నాయకులు కొమ్ము శ్రవణ్, పుట్ట మహేష్,తదవెని రాంకిషోర్, పాల్గొన్నారు.

## రామగుండంలో ఎగిరేది గులాబీ జెండానే

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్..
- బీఆర్ఎస్ పార్టీ లోకి భారి చేరికలు



గోదావరిఖని, అక్టోబర్ 18, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం 8 వ కాలనిలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే శ్రీ రామరక్షగా ప్రజలు భావిస్తున్నరన్నారని, కేసీఆర్ పాలన పట్ల ప్రజలకు విశ్వాసం ఉందని,వారు ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలకు అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నరన్నారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా ఉందన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమం చెకూరేలా సిఎం కేసీఆర్ పార్టీ మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారికి సూచించారు.బిఆర్ఎస్ పార్టీలో బిజెపి మాజీ కౌన్సిలర్, మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్,దాసరి సుశీల, యువ మెర్చ మండల అధ్యక్షుడు వడ్ల కొండ శ్యామ్ సుందర్, బిసి సెల్ మండల అధ్యక్షుడు ఇల్లందుల రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నుండి లావుడ్య సమ్మయ్య నాయక్ ,బిజెపి నాయకులు దాసారపు విజయ్ కుమార్,తాళ్లపెల్లి శ్రీకాంత్, కన్నూరి భాస్కర్ ,కొత్త శ్రీనివాస్ ,ఆవునూరి రాజు, భరత్ కుమార్, రామిళ్ల వెంకటేష్,పోలు రమేష్, చారి కోమల, వకుల రజిత, మౌనిక, స్వప్న, కోమల, శారదాలు చేరినారు.

## ఎల్లయ్య చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం



- బిఆర్ఎస్ నాయకులు మారుతి,మురళీధర్ రావు

గోదావరిఖని, అక్టోబర్ 18, (మనం న్యూస్): రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పై కాంగ్రెస్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య చేసిన అసత్యపు ఆరోపణలను బిఆర్ఎస్ నాయకులు నారదాసు మారుతి, మురళీధర్ రావులు ఖండించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 2014 ఎన్నికలలో పోటిచేసి ఓడిపోయినప్పటికీ ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడి వాటిని పరిష్కరిస్తూ ప్రజల మనిషిగా పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నారన్నారు. 2018 ఎలక్షన్లలో తను చేసిన సేవలను గుర్తించి పారిశ్రామిక ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు. అలాంటి ప్రజా నాయకుని పై ఆరోపణలు చేయడం అవివేకమని, ఎదుటి వాళ్ళను నిందిచేటప్పుడు తము ఎలాంటి వారమో ఆత్మవిమర్శన చేసుకుని మాట్లాడాలని సూచించారు. ఇలాంటి చర్యలకు మళ్లీ పాలు పడితే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తోడేటి శంకర్ గౌడ్,జక్కుల తిరుపతి,చల్ల గురుకుల మొగిలి, సింహాచలం రత్నాకర్,నూతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


## కూష్మాండ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



వేములవాడ, అక్టోబర్ 18, (మనం న్యూస్): వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 4వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి కూష్మాండ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండే అర్చకులు శ్రీ రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లలితా సహస్రనామ అష్టోత్తర శతనామ సహిత చతుష్షష్ట్యోపచార పూజ జరిపారు. సాయంత్రం గం.4.00 లనుండి శ్రీ దేవీ భాగవతము పురాణం. ప్రవచనము జరిగింది.

## పకడ్బందీగా టిఎస్‌పిఎస్‌సి, అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి, అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): జిల్లాలో పకడ్బందీగా టి.ఎస్.పి.ఎస్.సి అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లిలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో టి.ఎస్.పి.ఎస్.సి నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. టీఎస్‌పిఎస్‌సి ఆధ్వర్యం లో అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష అక్టోబర్ 18నుంచి అక్టోబర్ 19వ రకు కంప్యూటర్ బెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, దీని కోసం అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, మొదటి రోజు ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈపరి శీలనతో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి తహాశీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహాశీల్దార్ రాముడు, తదితరులున్నారు.

## ఆధార్ నమోదు సెంటర్ ఏర్పాటు చేయాలని వినతి

- మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కోడూరి మహేశ్



పెద్దపల్లి, అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): జూలపల్లి మండల కేంద్రంలో ఆధార్ నమోదు సెంటర్ ఏర్పాటు చేయాలని మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కోడూరి మహేశ్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ మహేశ్ మాట్లాడుతూ జూలపల్లి మండల కేం ద్రంలో ఆధార్ నమోదు సెంటర్ లేక ప్రజలు పిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ న మోదు చేసుకోవాలన్నా లేక అప్డేట్ చేసుకోవాలన్నా తప్పనిసరిగా జిల్లా కేంద్రానికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఒక రోజు వెళ్లిన ఆపని కాలేక మరోమారు పోవాల్సిన పరిస్థితి ఏర్ప డుతుందని అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలో ఆధార్ నమోదు సెంటర్ ఏర్పాటు చేయాలని ఆవినతిలో కోరారు. ఈకా ర్యక్రమంలో ఫక్రుద్దీన్ ఇమాం భాయ్, సల్మాన్ రఫీ, అబ్దుల్ మోహిత్, తౌఫిక్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి

తొర్రూర్; అక్టోబర్ 18; (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం, రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఊళ్లేంగాల వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు బుర్ర యాదగిరి, జలగం కొమురుమల్లు, ఊళ్లేంగాల ఎల్లయ్య, గాడిపెల్లి యాకయ్య బిఆర్ఎస్‌లో చేరారు. వారికి రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కో ఆప్షన్ అశ్రఫ్ పాషా, యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.



– బి అర్ ఎస్ లోకి ముదిరాజ్ సంఘ నాయకులు



పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు మున్సిపాలిటీ, 11, 12 వ వార్డులకు చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ రావు, సీనియర్ నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి, పోనుగోటి సోమేశ్వర్ రావు, మునిసిపల్ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి కొత్త ఓటర్ స్లిప్పును అందించిన బూత్ లెవెల్ ఆఫీసర్



పర్వతగిరి, అక్టోబర్ 18, (మనం న్యూస్) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంత్రి స్వగహంలో స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్ మేడిశెట్టి కరుణాకర్ కొత్త ఎపిక్ నెంబర్ తో ఉన్న ఓటర్ స్లిప్పును బుధవారం అందించారు. గతంలో 14 నెంబర్లు ఉన్న ఎపిక్ నెంబరు ప్రస్తుతం ఎన్నికల నియమావళి అనుసరించి పది నెంబర్లుగా మార్చబడిన సందర్భంగా కొత్త ఓటర్ స్లిప్పును అందించినట్లు కరుణాకర్ తెలిపారు.

## డివిజన్ కేంద్రంలోని బస్టాండ్‌లో ఓటు హక్కుపై అవగాహన సదస్సు




చిల్పూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): డివిజన్ కేంద్రంలోని స్టేషన్ ఘన్‌పూర్ బస్టాండ్ ప్రాంగణంలో ఓటు హక్కు – అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సును నిర్వహించారు. కళాజాత టీం లీడర్ పినమల్ల గద్దర్ సాంబయ్య ఆధ్వర్యంలో కళాకారులు గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భామండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, డప్పు వాయిద్యాలతో మాటలు, ఆటలు, పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. నవంబర్ 30 న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఓటు హక్కు ద్వారా నిజమైన సేవకున్ని ఎన్నుకోవడం కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన వారవుతారని వారు కోరారు. కార్యక్రమంలో కనకం రమేష్, వెంకటస్వామి, స్థానిక ప్రజలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి ఇందిర



లింగాల ఘనపురం, అక్టోబర్ 18, (మనం న్యూస్) : కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడిన ఒక్క అవకాశం ఇచ్చి మెజార్టీతో గెలిపించాలని సింగపురం ఇందిర ప్రజలను కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా లింగాల ఘణపురం మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్(నర్సిహులు) ఆధ్వర్యంలో నెల్లుట్ల బైపాస్ వద్ద నాయకులు, కార్యకర్తలు భారీ స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాగుపడాలంటే ముఖ్యమంత్రి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఆరు గ్యారెంటీ హామీలు అమలు చేసి తెలంగాణ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ ఢంక మోగించేందుకు సైనికుల లాగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు దిలీప్ రెడ్డి, జిల్లా నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, భీమరాజు, సదానందం, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు అనిల్, మండల యూత్ అధ్యక్షుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్‌లలో అప్రమత్తంగా ఉండాలి

- అధికారులకు సిబ్బందికి కలెక్టర్ కె.శశాంక ఆదేశం



డోర్నకల్, అక్టోబర్ 18, (మనం న్యూస్): సరిహద్దు చెక్ పోస్ట్ లలో అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.బుధవారం అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి డోర్నకల్ నియోజకవర్గంలోని లింగాల బంజరా గ్రామాల కూడలిలో ముల్కలపల్లి గ్రామ సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ కేంద్రాలను తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు సిబ్బంది ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనకు ఎటువంటి ఆస్కారం ఇవ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రతీ వాహనాన్ని పరిశీలించాలని అన్నారు. వాహనాల రిజిష్టర్ తనిఖీ చేసి వాహనాల తనిఖీ సమాచారాన్ని రిజిష్టర్‌లో నమోదు చేయాలని సీజ్ చేసిన నగదు గానీ వస్తువులకు సంబంధించిన సమాచారం తెలుసుకొని సీజ్ చేసిన వాటికి రశీదును ఇవ్వాలని పంచనామా నిర్వహించిన నివేదికలను సరైన పద్దతిలో ఉన్నత అధికారులకు పంపాలని సీజ్ చేసిన నగదును స్ట్రాంగ్ రూమ్‌కు తరలించాలని స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టు వద్ద రూట్ కు సంబంధించిన మ్యాప్ ను అందుబాటులో ఉంచుకోవాలని ప్రతీ ఒక్క వాహనము వేరే దారివైపు గుండా వెళ్ళకుండ రహదారులకు అన్ని వైపులా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని అన్నారు. సి.సి కెమరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వీడియో వీక్షణ కోసం స్లైడ్ లను ఏర్పాటు చేసి భద్రతా సిబ్బంది 24 గంటలు పర్యవేక్షించాలన్నారు. ప్రతీ రోజు ప్రధాన రహదారుల ప్రక్కన ఉన్న దారులలో ఫీల్ సర్వేలేయన్స్ అధికారులతో తనిఖీ చేపించాలన్నారు. ప్రతీ ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నగదు వస్తువులను మద్యాన్ని అనుమతి లేని ప్రచార సామగ్రిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.డోర్నకల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రం అయినటువంటి ఉయ్యాలవాడ, వెన్నారం ఆదర్శ పోలింగ్ కేంద్రాలోని పోలింగ్ బూతులను పరిశీలించారు. ఓటర్ల సంఖ్యను తెలిసుకొని ఎవరయినా తప్పిపోయిన ఓటర్లు ఉన్నట్లయితే వాటిని నమోదు చేసి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలైన కరెంట్ త్రాగునీరు టాయిలెట్స్ ర్యాంపుల నిర్వహణ సంబంధిత పనులపై అధికారులకు పలు సూచనలు ఇస్తూ పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. చుట్టూ పరిసరాలను పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో తొర్రూర్ డి.ఎస్.పి జి.వెంకటేశ్వరబాబు, ఆర్వో నరసింహరావు, ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, ఎం.ఆర్.ఓ అశోక్, డి.టి వీరన్న, మునిసిపల్ కమిషనర్ మున్వర్ అలీ, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు పోలీసు సిబ్బంది తడితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసీఆర్ పతనం తప్పదు

- స్టేషన్ ఘన్‌పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం కార్యకర్తల ఉత్సాహాన్ని ఆపలేం
- గ్రామ గ్రామాన కదులుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు
- కార్యకర్తల సభలో సింగపురం ఇందిర

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్) : రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో కేసీఆర్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త పనిచేయాల్సిన అవసరం ఉన్నదని స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు కాంగ్రెస్ స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థిగా టికెట్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా ఘన్‌పూర్ చేరుకున్న ఇందిరా మొదటగా స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఈ రాష్ట్రంలో అనేకమంది నిరుపేదలను, తెలంగాణ రావడం కోసం ఎంతోమంది అమరులైన కుటుంబాలను ఆయన ఏ ఒక్కరోజు కూడా పరామర్శించలేదని మళ్ళీ మూడోసారి ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నాడని ఆ పగటి కలలను ఈ ప్రాంత ప్రజలు, తెలంగాణ ప్రజలు, దళిత సబ్బండ జాతి వర్గ ప్రజలు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ను తప్పకుండా ఓడిస్తారని ఆమె అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు, కార్యకర్తలపై దాడులను భరించలేకపోయామని ఇక ఇప్పుడు ఓటు ద్వారా తెలంగాణ ద్రోహులకు తగిన బుద్ధి చెపుతారని ఆమె అన్నారు.



కార్యకర్తలకు అండగా ఉంటా ..

### ద్రోహుల మాటలు నమ్మకండి ....

నియోజకవర్గంలో కొంతమంది తెలంగాణ ద్రోహులు ఉన్నారని అటువంటి వారి మాటలు నమ్మవద్దని కార్యకర్తలకు అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటు అవుతుందని అప్పుడు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాను, ప్రతి గ్రామాన్ని అభివద్ధి చేస్తాను, మీలో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు.

### దారి పొడుగునా ఇందిరమ్మకు స్వాగతం ....

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి స్టేషన్ ఘన్‌పూర్ వస్తున్నదని నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఇందిరకు ఘన స్వాగతం పలికారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని ఇక్కడ ఇందిరమ్మ గెలుస్తుందని ప్రతి ఒక్కరూ ఆమెను ఉత్సాహపరిచారు గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారంతా టిఆర్ఎస్ లో చేరారని మళ్ళీ ఈ రోజు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీకి రావడానికి సంతోషిస్తున్నామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు మంచాల ఎల్లయ్య, రవి, శిరీష్ రెడ్డి, రఘునాథపల్లి ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, సద్దాం హుస్సేన్, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, సురేష్, అయిలయ్య, ప్రసాద్, కత్తి సంపత్, మేరీ, గాదె రమేష్ రెడ్డి, సారయ్య, తిరుపతి బాబు, లావణ్య, జగదీశ్ రెడ్డి, గుర్రం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా పని చేయాలి



చిల్పూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించడమే ధ్యేయంగా పనిచేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో బుధవారం మూడవ క్లస్టర్ల బూత్ కమిటీ నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి నాయకులు వంగాల జగన్మోహన్ రెడ్డి, భూక్యా స్వామి నాయక్, మామిడాల లింగారెడ్డి, ఇల్లందుల సుదర్శన్, భూక్య రమేష్ నాయక్, తాళ్ల పెల్లి సమ్మయ్య, తాళ్ళపెళ్ సంపత్, అరూరు స్వామి, హాజరైనారు. ఈ సందర్భంగా మూడో క్లస్టర్‌కు గాను బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఒక్క బూతు గాను పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. ఎన్నుకోబడిన భూత్ కమిటీల సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు కోరారు. అంతేకాక ఈనెల 27న నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడానికి బూత్ కమిటీల సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గజ్జల దామోదర్, బత్తుల రాజన్ బాబు, గడ్డమీద వెంకటస్వామి, ఇల్లందుల హరిబాబు, ఇల్లందుల విజయ్, తాళ్లపల్లి క్రాంతి కుమార్, గుంపుల రవీందర్ రెడ్డి, తాళ్ల పల్లి జగన్నాథం, గడ్డమీద మహేందర్, తాళ్లపల్లి స్వామి, వేమునూరు శ్రీనివాస్, తాళ్లపల్లి ఎల్లయ్య, పేరాల నాగభూషణం, నేల పోగుల రఘునాథ్, ఇల్లందుల ప్రభాకర్, గడ్డమీద పరమేష్, ఇల్లందుల రాజు, శాఖ రవి, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గట్టయ్య

లింగాల ఘనపురం, అక్టోబర్ 18, (మనం న్యూస్) : శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్ జన్మదిన సందర్భంగా బుధవారం జిల్లా ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు నీలం గట్టయ్య ఆధ్వర్యంలో బండ ప్రకాష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమోటార్ నీల రాజు, డైరెక్టర్ పిట్టల రాజు, స్వామి, శంకర్, ఎంపీటీసీ సురేష్ గబ్బెట, బూర్ల శ్రీనివాస్, కుమారు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



గార్ల, అక్టోబర్ 18, (మనం న్యూస్): గార్ల డోర్నకల్ మార్గం మధ్యలో సమతా స్కూల్ ఎదురుగా ఉన్న గ్రామ పంచాయతీ స్థలాన్ని కబ్జా చేసిన అజీంపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి బుధవారం పంచాయతీ ఇఒకి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సమతా స్కూల్ ఎదురుగా చెక్ పోస్టు ఉండేదని శిధిలావస్థలో ఉన్న చెక్ పోస్టును దాని ప్రక్కనే నివసిస్తున్న అజీం అనే వ్యక్తి రాత్రికి రాత్రి కూలగొట్టి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడను నిర్మించి గ్రామ పంచాయతీకి చెందిన స్థలాన్ని కబ్జా చేశాడని ఆరోపించారు. గతంలో చాలా సార్లు గ్రామ పంచాయతీ పాలక వర్గం నుండి సంబంధిత అదుకారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైన అధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి గ్రామ పంచాయతీ అప్పజెప్పి సదురు అజీంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఉప సర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు తోడేటి శ్రీనివాస్, టి.విజయ, కె. కళ్యాణి, ఎం.రేణుక, ఏ.సుమలత, జ్యోతి ఉన్నారు.

## బూత్ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శంకర్ నాయక్ దిశా నిర్దేశం



కేసముద్రం, అక్టోబర్ 18, (మనం న్యూస్): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న పనులను, కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, 24 గంటల కరెంటు రైతుబంధు, ఆసరా పెన్షన్లు, 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని గ్రామాలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. కెసిఆర్ మన ముఖ్యమంత్రి తెచ్చిన మేనిపెస్టో చూసి కాంగ్రెస్, బిజెపి వాళ్లకు జ్వరం వచ్చిందని, ప్రతి ఒక్క బూత్ కమిటీ సభ్యులు జాగ్రత్తగా ఉండి మన ప్రభుత్వాన్ని నిలబెట్టవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమౌళి, జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, వాయిస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, 600 మంది బూత్ కమిటీ సభ్యులు, మండల లోని వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు బి ఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగ చార్జీలు ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి

- ఎస్ఈ నరేష్



తొర్రూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): విద్యుత్ వినియోగ చార్జీలు వినియోగదారులందరూ ఆన్లైన్లోనే తమ బిల్లులను చెల్లించాలని సూపరిండెంట్ ఆఫ్ విద్యుత్ అధికారి నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని గుర్తురు గ్రామంలో విద్యుత్ వినియోగ బిల్లుల చెల్లింపుల్లో భాగంగా గ్రామంలో వినియోగదారులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్తు అందించడానికి విద్యుత్ అధికారులు కృషి చేస్తున్నారన అందుకు తగ్గట్టుగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు అధికారులు వచ్చి బిల్లులు అడిగే దానికంటే ముందే తమ యొక్క మొబైల్ ఫోన్లలో ఆన్లైన్ చెల్లింపులు చేసి తమ యొక్క సమయాన్ని ఆదా చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ మోత్కూరి రవీంద్రచారి ఎంపిటిసి మెరుగు మాధవి రమేష్, డి ఈ మధుసూదన్, ఏఈ వంశీ, ఎస్ఏఓ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

తొర్రూరు, అక్టోబర్ 18 (మనం న్యూస్): డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఒక్కచోట ఉంచి విద్యార్థులు, అధ్యాపకులు ఆడి పాడి సందడి చేశారు. ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయే సందమామ చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ అంటూ పాటలు పాడారు. తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం పుష్పవనంగా ఆవిష్కృతమైంది. అనంతరం బతుకమ్మలను సమీప నీటి కొలనులో నిమజ్జనం చేశారు. మహాలయ అమావాస్య నాడు మొదలైన ఉత్సవాలు అశ్వయుజ అష్టమితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ. బతుకమ్మ ప్రకృతి పండగ అని, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని తెలిపారు. ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయత, భక్తి భావనలు బతుకమ్మ పండుగలో నిబిడీకృతమై ఉంటాయని గుర్తు చేశారు. ప్రపంచంలో పూల పండుగ జరుపుకునే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు రమేష్, కుమారస్వామి, సువర్ణ, అన్నపూర్ణ, ఉప్పలయ్య, నర్సయ్య, మల్లయ్య, అనిత, శివ, చారి, రాజేష్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో పొరపాట్లు చేయొద్దు

- పిఓ, ఏపిఓల శిక్షణలో కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం, అక్టోబర్ 18, (మనం బ్యూరో): ఎన్నికల విధులు కీలకమయినవని, ఏ దశలోనూ పొరపాట్లు జరగకుండా, పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సంఘం చేజారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్‌లు పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, సిపిఓ ఏ. శ్రీనివాస్, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## సీతారాంపురం సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు



కారేపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్): మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు మారు కు షోకాజ్ నోటీసు అందజేసినట్లు మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కార్యాలయంలో ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీకి సంబంధించిన ట్రాక్టర్ ను సర్పంచ్ తన స్వంత పనులకు వాడుకున్నారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన బానోత్ ఈర్యా అనే రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సర్పంచుకు షోకాజ్ నోటీసు ఇచ్చామన్నారు. సర్పంచ్ తో పాటు, ఎంపీడబ్ల్యు కు కూడా సంజాయిషీ తెలపాలని షోకాజ్ నోటీస్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



కారేపల్లి, అక్టోబర్ 18, (మనం న్యూస్): మండల కేంద్రమైన కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మీటకోటి సింహాచలం మాట్లాడుతూ ఇలాంటి పండుగలు కళాశాలలో నిర్వహించడం వల్ల రాబోయే తరానికి సంస్కృతి సాంప్రదాయాలు పైన స్పష్టమైన అవగాహన కలుగుతుందన్నారు. తెలంగాణకు ప్రత్యేకమైన పండుగగా బతుకమ్మ నిలుస్తుందని, పూలను దేవతగా కొలిచే సాంప్రదాయం ప్రకృతికి ఇచ్చే గౌరవంగా ఉంటుందన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో ముఖ్య భాగం అని ఈ వేడుకలు నిర్వహణతో తెలంగాణ ప్రపంచం గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు జయప్రకాశ్, మోహన్, అధ్యాపకులు మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారధి, రమ, లక్ష్మీ నారాయణ, రాంబాబు, యాకయ్య, ఖాసీం, బాబురావు, కవిత, కృష్ణ వేణి, పాషా, సుధీర్, సతీష్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో బతుకమ్మ సంబరాలు



కల్లూరు, అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ డి ఆర్ డిఏ ఉషోదయ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, గ్రామ దీపికలు హాజరై బతుకమ్మ ఘనంగా సంబరాలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను, బతుకమ్మ పండగ ఆవశ్యకతను తెలుపుతూ మహిళలు పాటలు, నృత్యంతో ఓటు విలువ తెలుపుతూ బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించినతో సి విజిల్ యాప్ మొబైల్ యాప్ ద్వారా తెలియజేయాలని అన్నారు. బాధ్యతాయుత పౌరునిగా ప్రతి ఒక్కరి చేతిలో బ్రహ్మాస్త్రం యాప్ గురించి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి తెలుసుకోవాలన్నారు. నవంబరు 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వ కుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని తెలిపారు. బతకమ్మ పండుగ సంబరాల కార్యక్రమంలో ఏ పి ఎం వెంకట రామారావు, టీఎన్జీవో కల్లూరు డివిజన్ అధ్యక్షులు పాతూరి సవరజ్జన్ పాల్, కార్యదర్శి నరేష్ ,మండల పరిషత్ సిబ్బంది, గ్రామదీపికలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గామాత



కారేపల్లి,అక్టోబర్ 18, (మనం న్యూస్): దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారేపల్లి శ్రీనివాస బుక్ స్టాల్ పక్కన ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో బుధవారం అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల టిఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు కృష్ణవేణి దంపతులు, భక్తమండలి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కారేపల్లి సర్పంచి ఆదేర్ల స్రవంతి చేతులమీదుగా 60మంది భక్తులకు అమ్మవారి చీరలు సారేగా బహుమతిగా అందించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి వెంకటేశ్వర్లు దంపతులతో పాటు భక్తులు, పూజారి వెంకట నాగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి కొత్తగూడెం నుండే పోటి చేయాలి

- కాంగ్రెస్ కార్యకర్తల డిమాండ్
- ఫోన్‌లో కాంగ్రెస్ నాయకులతో మాట్లాడిన పొంగులేటి
- అధైర్య పడొద్దు కొత్తగూడెం సీటు కాంగ్రెస్‌కే అంటూ హామీ



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖచ్చితంగా పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తూ, కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోటీ చేస్తే, బంపర్ మెజారిటీతో గెలిపించి అధిష్టానానికి బహుమతిగా ఇస్తామని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ముక్త కంఠంతో నినాదాలు చేశారు. కొత్తగూడెం సీటు పొత్తులలో వామపక్షాలకు కేటాయిస్తున్నారనే వదంతుల నేపథ్యంలో పొంగులేటి అభిమాని ఒకరు ఆయన కొత్తగూడెం నుండే పోటీ చేయాలని ఆత్మహత్యా ప్రయత్నం చేసిన విషయం పాఠకులకు విదితమే.- ఫోన్లో నాయకులతో మాట్లాడిన పొంగులేటి కొత్తగూడెం సీటు పొత్తులలో వామపక్షాలకు కేటాయిస్తున్నట్లు వదంతులు వస్తుండడంతో, కార్యకర్తలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో ఫోన్ సంభాషణలో నాయకులకు కార్యకర్తలకు అధైర్య పడద్దని, నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఉంటుందని పొంగులేటి భరోసా ఇచ్చారు.

### రెండు స్థానాల్లో మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంతవరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు స్థానాలలో అభ్యర్థులను ప్రకటించింది తప్ప మిగిలిన స్థానాలలో అభ్యర్థులను ప్రకటించలేదు. ముఖ్యంగా వామపక్షాల పొత్తులో భాగంగా కొత్తగూడెం స్థానం సిపిఐ పార్టీకి కేటాయించిందని వస్తున్న వార్తలతో నియోజకవర్గ ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారని, కాంగ్రెస్ అధిష్టానం ఎవరికీ కేటాయించలేదని కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆందోళన చెందద్దని మీరు కోరుకున్నట్టుగా కాంగ్రెస్ పార్టీ పోటీలో ఉంటుందని, ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని సమన్వయం పాటించాలని, కేవలం రాజకీయ ప్రత్యర్థులు వారి స్వలాభం కోసం చేస్తున్న చిప్ ట్రిక్స్ అని సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి మెంబర్ నాగ సీతారాములు, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, పిచ్చిరెడ్డి, గంగాధర్, ముస్లిం మైనారిటీ నాయకులు ఖయూమ్, కాంగ్రెస్ నాయకులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి రాధమ్మను పరామర్శించిన పొంగులేటి



ఏన్కూరు, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఏన్కూరు మండల సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు సతీమణి ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మను మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల రాధమ్మ వెన్నునొప్పికి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకున్న పొంగిలేటి శ్రీనివాసరెడ్డి గార్లఒడ్డు గ్రామం వచ్చి ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయభాయి, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, ముక్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం



ఎర్రుపాలెం,అక్టోబర్ 18, (మనం న్యూస్): మండల పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు శ్రీ శోభకృత్ నామ సంవత్సర శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా నాలుగవ రోజు అమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఉదయం 10.00 గోపూజ, శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహాలక్ష్మి దేవీకి ప్రత్యేక పూజా కార్యక్రమములు, మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు,ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, వేద పండితులు ఆలయ పర్యవేక్షకులు కె.విజయ కుమారి, అర్చకులు, సిబ్బంది మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ఎర్ర జెండా గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి


- ప్రజలను దగా చేసిన కేసీఆర్ గద్దె దిగడం ఖాయం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా




భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 18, (మనం ప్రతినిధి): సిపిఐ పోటీ చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గంలో ఎర్ర జెండా గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో బుధవారం జరిగిన సిపిఐ కొత్తగూడె పట్టణ స్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో గతం కంటే ప్రజాదరణ పెరిగిందని, ప్రతీ గ్రామం, బస్తీలో అనునిత్యం ప్రజలకు సేవలందించే కార్యకర్తలు ఉన్నారన్నారు. సమస్యలపై స్పందిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఫలితంగానే జనం సిపిఐని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం చతికలపడిందని, రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదని, మళ్ళీ గద్దెనెక్కినా ఒరిగేదేమీలేదన్నారు. బిఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మెనిఫెస్టో ఒట్టి బూటకమని, ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేసి గద్దెనెక్కేందుకేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా అమలు చేసిన సంక్షేమ పథకాలు సైతం గులాబీ నేతల జేబులు నింపేందుకే తప్ప ప్రజలకు బ్రతుకులు బాగుచేయలేదన్నారు. ప్రతీ పథకంలో అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. బంగారు తెలంగాణాగా మారుస్తామని అధికారం చేపట్టిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా, ఆత్మహత్యల తెలంగాణగా, ఆకలి తెలంగాణగా మార్చారని, రాష్ట్ర ఎందుకు సాధించుకున్నామా అనే పరిస్థితిలో ప్రస్తుతం ప్రజల్లో నెలకొందన్నారు. ప్రజలను అడుగడుగునా దగా చేసిన కేసీఆరు దఫా గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిడ్డు నగేష్, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాయణాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పేరు మార్పుతోనే అస్తిత్వాన్ని కోల్పోయారు

- బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ విమర్శ



పినపాక, అక్టోబర్ 18, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న పార్టీ పేరును భారతీయ రాష్ట్ర సమితిగా పేరు మార్చినప్పుడే మీ పార్టీ ప్రజల్లో అస్తిత్వాన్ని కోల్పోయిందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాధం పేర్కొన్నారు. పినపాక మండలం ఈ బయ్యారం కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. 2018 లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని మళ్లీ ఎలక్షన్లు వచ్చినప్పుడు అదే మానిఫెస్టోను ఎంతో కొంత పెంచి ప్రజలను మభ్యపెట్టి తప్పుడు ప్రచారాలతో 2023లో కూడా అధికారంలోకి రావాలని చేసే విశ్వ ప్రయత్నాన్ని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పే రోజు తొందరలోనే ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రజలు తమ ఓటు బ్యాంకు ద్వారా బుద్ధి చెబుతారని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.

## మండల కేంద్రంలో పర్యటించిన ఎస్పీ



బూర్గంపహాడ్, అక్టోబర్ 18, (మనంన్యూస్) : బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో ఆంధ్రా తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన బూర్గంపహాడ్ గ్రామ శివారులో సమ్మక్క సారక్క గద్దెల సమీపంలో గల చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ రాజకుమార్‌ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మండేపల్లి నాగరాజు, బూర్గంపహాడ్ అదనపు ఎస్ఐ నాగ బిక్షం సిబ్బంది పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పి



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (మనం ప్రతినిధి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చే అసిస్టెంట్ ఇంజినీర్ల పోస్టుల భర్తీ కోసం సిబిఆర్‌టి (కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్మెంట్ టెస్ట్) ద్వారా రెండు రోజుల పాటు పరీక్షలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్.జి సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్దుల్ కలాం కళాశాలను సందర్శించి పరీక్షా సరళిని, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలోనూ తగ్గని పరామర్శల పరంపర

- లింగాలలో పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర



కల్లూరు, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఒకవైపు ప్రచారం కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు నమ్ముకున్న కార్యకర్తలను పరామర్శిస్తూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బుధవారం మండలపరిధిలోని లింగాల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యముతో కత్తి రాములమ్మ మృతి చెందగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు దేవరపల్లి నాగప్రసాద్, దేవరపల్లి భాస్కర్ రావు ద్వారా విషయం తెలుసుకొని కత్తి రాములమ్మ మృతదేహానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన జుంజునూరి ఆంజనేయులును, డయాలసిస్‌తో బాధపడుతున్న కత్తి కృష్ణమ్మను, తేళ్లూరి బాబును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. హడావుడిగా ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ ప్రజలపై చూపిస్తున్న విధానానికి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి భాస్కరరావు, డిఎన్ పి కన్వెన్షన్ అధినేత దేవరపల్లి నాగప్రసాద్, మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు జుంజునూరి రాములు, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి బీరవల్లి పురుషోత్తం, శ్రీను, బుర్రి శ్రీను, నాని, సంజీవరావు, వేము మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం..



(మొదటిపేజీ తరువాయి)

మంచిగనడుస్తదో అట్ల చేసుకుంటుపోయాం అన్నారు. రైతుల కోసం పట్టుపట్టి.. జట్టుగట్టి చెట్టుకొకరు.. గుట్టకొకరు అయ్యారు కాబట్టి నా రైతు బిడ్డలు. బొంబాయి వలసపోయారు కాబట్టి ఆ బతుకులు మారాలని ఎవరూ చెప్పకుండా నేను డిజైన్ చేసిందే.. నేను పుట్టించిందే రైతుబంధు పథకం. ఈ పథకం ప్రపంచంలో, భారతదేశంలో ఎక్కడా లేదు. ఇవాళ నెత్తి మాసినోడు వచ్చి అడ్డంపొడువు మాట్లాడుతరు. ఎప్పుడైనా రైతుబంధు అనే స్కీమ్ విన్నమా? బీఆర్ఎస్ గవర్నమెంట్ లేకముందు విన్నమా? గొడగొడ ఎడిస్తే కూడా పట్టించుకోలే' అని గుర్తు చేశారు. ఎనకట పటాకులు కాలినట్లు కరెంటు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతుండే. బోరుకు రూ.2వేల లంచాలు.. ట్రాక్టర్లపై పెట్టుకొని పోవుడు. ఆ గోస ఎంత వెల్లదీసినమో తెలుసు. నేను కాపోడినే.. నేను రైతునే. ఇప్పుడు నేను కూడా వ్యవసాయం చేస్తున్నకాబట్టి రైతుల సమస్యలు. కావాలని రైతుల కోసం రైతుబంధు తెస్తే ఇవాళ.. తెలంగాణ, పాలమూరు రైతులు జరజర మొఖాలు తెల్లగైతున్నయి. అప్పుల బాధ తీర్చుకుంటు న్నరు. రూ.37వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం అని వివరించారు. ఇంకో పదేళ్ళ కష్టపడితే నా తెలంగాణ రైతు భారతదేశంలోనే గొప్ప రైతుగా మారే పరిస్థితి వస్తుంది. నిన్నగాక మొన్న కాంగ్రెస్ పార్టీ కర్నాటకలో గెలిచింది. ఆడ ఏం డైలాగులు కొట్టిన్రు. 20 గంటల కరెంటు ఇస్తమన్నరు. నిన్న కర్నాటక ముఖ్యమంత్రి ఐదుగంటలు ఇస్తం సగవెట్టుకొన్రి.. ఎవడి గొంగలివాడే అని. అది కూడా తెల్లందాక సగం.. పొద్దాక సగం.. ఇండ్ల పండాలా? బాయికాడ పండల్నా? అని ప్రజలను సీఎం కేసీఆర్ ప్రశ్నించగా.. 24 గంటల కరెంటు కావాలంటూ నినదించారు. రైతులకు ఎందుకయ్యా.. కేసీఆర్ అనవసరంగా 24గంటలు కరెంటు ఇస్తుండు. మూడు గంటలు ఇస్తే సరిపోతదని రేవంత్ రెడ్డి అంటుండు. మూడు గంటలు సరిపోతుందా? 24 గంటల కరెంటు కావాలా? మూడు గంటల కరెంటు కావాలా?. కాంగ్రెస్‌గిట్ల వస్తే మళ్లీ కాటగలుపుతరు. భారతదేశం మొత్తంలో 24గంటల కరెంటు రైతాంగానికి ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ. ప్రధానికి కూడా చేతనైనత లేదు.

లక్ష్మారెడ్డి కోరిన కోర్కెలు నెరవేరుస్తాం. రెండు పోలీస్‌స్టేషన్లు కావాలని కోరాడు. ఎల్లక్షన్ తెల్లారే జీవో జారీ చేస్తాం. ఉద్దండాపూర్ వాసులకు పరిహారం కూడా మంజూరు చేయిస్తాం అని అన్నారు. ఎన్నింటికో బాధపడ్డ, గోసపడ్డ తెలంగాణ.. ఆగమైన తెలంగాణ.. ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. లక్ష్మారెడ్డి కష్టపడే నాయకుడు. తొలిరోజు నుంచి ఉద్యమంలో ఉన్నడు. నేను రాజీనామా చేసిననాడు ఆయన రాజీనామా చేసిండు. ఉద్యమం ఆసాంతం నా వెంబడి ఉన్న నిఖార్సన నాయకుడు. లక్ష్మారెడ్డి మరోసారి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి' అని జడ్చర్ల ప్రజలకు పిలుపునిచ్చారు. ఇకపోతే తెలంగాణను మనకు ఎవరూ పుణ్యానికి ఇవ్వలేదు.. అనేక మందిని బలి తీసుకుని విద్యార్థులను చావగొట్టి, అనేక మందిని బాధపెట్టి, చివరకు నేను కూడా ఆమరణ దీక్ష పట్టి చావు నోట్లో తలకాయ పెడితే తప్ప తెలంగాణ రాలేదు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఎవడో ఇవ్వలేదు మనకు.. పుణ్యానికి ఇచ్చిపోలేదు మనకు తెలంగాణను అని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణా జలాల్లో మన హక్కు రావాలని పరిశోధన చేశామని కేసీఆర్ తెలిపారు. అంతకుముందు ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, ఇక్కడున్న కాంగ్రెస్ దద్దమ్మ ఎమ్మెల్యేలు.. వారికి నోరు లేక, అడగలేక జూరాల నుంచి నీళ్ల తీసుకోమని ఇచ్చారు. జూరాల బెత్తడు ప్రాజెక్టు. దాంట్ల నీళ్ల ఉండేదే 9 టీఎంసీలు. మనం తీసుకునేది 2 టీఎంసీలు ఒక దినానికి. అలా తీసుకుంటే మూడు రోజులకు ఖతం అయిపోతది. మళ్లా నీళ్ల ఎక్కడ్నుంచి తీసుకోవాలి. మళ్లా ఒక్కసారి గోల్ మాల్ చేయడానికి ఆంధ్రా ముఖ్యమంత్రులు జూరాల నుంచి సోర్స్ అని పెట్టారు. నేను చెప్పిన దాన్ని ఎందుకు తీసుకుంటం.. నాకర్థం కాదు అని ప్రశ్నించాను. శ్రీశైలం వాని అయ్య జాగీరా..? దాంట్ల మన పైసలు లేవా..? బాజాప్తా శ్రీశైలం నుంచే తీసుకోవాలని చెప్పి.. నేను అధికారులందరికీ చెప్పి పాలమూరు ఎత్తిపోతల పథకం సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలంకు మార్చాం. ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలకు తెలివి లేదు. ఈ జిల్లాలో ఎట్ల పుట్టారో కూడా తెల్వదు. వాళ్ల మాట్లాడుతారు ఇప్పుడు కూడా.. జూరాల నుంచే తీసుకోవాల్సి ఉండే అని.. సిగ్గుపడాలి.. మీకు ఏమన్నా తెలివి ఉన్నదా..? జూరాలలో నీళ్ల ఎన్ని ఉన్నాయో తెలుసా.? ఎన్ని రోజులకు వస్తాయో తెలుసా..? అంటే ఆ రోజు భావదారిద్రమే.. ఉద్యమం చేస్తుంటే భావదారిద్రమే.. ఇవాళ కూడా అదే భావదారిద్రమే అని కేసీఆర్ నిప్పులు చెరిగారు.

చిన్న పొరపాటు జరిగింది 1956లో. చాలా చిన్నపొరపాటు.. మనల్ని తీసుకెళ్లి ఆంధ్రాలో కలిపేశారు. 60 ఏండ్లు గోస పడ్డాం. సర్వనాశనం అయిపోయాం. ముంబై బస్సులకు పాలమూరు ఆలవాలమైంది. తాలుకాలకు తాలుకాలు ఖాళీ అయ్యాయి. లంబాడీ బిడ్డలు హైదరాబాద్‌కు ఇంకో చోటకు బతుకపోయిన పరిస్థితి. ఆనాడు మనం కండ్లారా చూశాం. బాధలు పడ్డాం అని కేసీఆర్ తెలిపారు. గోరెటి వెంకన్న ఇదే జిల్లా కవి.. పల్లె పల్లెలో పల్లేర్లు మొలిచే పాలమూరులోనా అని పాటలు రాశారు అని కేసీఆర్ గుర్తు చేశారు. పల్లె పల్లెల్లో పల్లేర్లు మొలవాల్నా..? మన జీవితం అదేనా..? దానికోసమే పుట్టామా అని ఆనాడు పిడికిలి ఎత్తి పోరాటం చేస్తే మీరందరూ దీవెన ఇస్తే, అందరం కలిసి కొట్లాడితే తెలంగాణ వచ్చింది. తెలంగాణను మనకు ఎవరూ పుణ్యానికి వ్వలేదు. అనేక మందిని బలి తీసుకుని విద్యార్థులను చావగొట్టి, అనేక మందిని బాధపెట్టి, చివరకు నేను కూడా ఆమరణ దీక్ష పట్టి చావు నోట్లో తలకాయ పెడితే తప్ప తెలంగాణ రాలేదు. ఎవడో ఇవ్వలేదు మనకు.. పుణ్యానికి ఇచ్చిపోలేదు మనకు. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ పార్టీ.. 60 ఏండ్లు మనల్ని గోసపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం ధ్వజమెత్తారు. మనం పాలమూరు ఎత్తిపోతల ప్రారంభించుకున్నాం.. దానికి మళ్లా ఎవడు అడ్డం.. ఇదే జిల్లాలో పుట్టిన దరిద్రులు, కాంగ్రెస్ నాయకులు పోయి కేసులు వేస్తరని కేసీఆర్ మండిపడ్డారు. అది కావొద్దు.. అది అయితే లక్ష్మారెడ్డికి, శ్రీనివాస్ గౌడ్‌కు పేరు వస్తది. కేసీఆర్‌కు పేరు వస్తదని అడ్డ పడుతున్నారు. మొండిపట్టుతో పోయాం. ఈ మధ్యనే.. 9 సంవత్సరాల పోరాటం తర్వాత అనుమతులు వస్తున్నాయి. ధర్మం గెలుస్తది. న్యాయం గెలుస్తది. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్దండపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయి. మోటార్లు బిగిస్తున్నారు. మూడు నాలుగు నెలల్లో నీళ్ల చూడబోతున్నాం. పాలమూరు కరువు పోతది. ఉద్ధండపూర్ పూర్తయితే.. జడ్చర్ల సస్యశ్యామలం అవుతుంది. జడ్చర్లలో లక్షా 50వేల ఎకరాలకు నీళ్ల వస్తాయి. కరువు అనేది మనదిక్కు కన్నెత్తి కూడా చూడదు. సస్యశ్యామలం కాబోతుంది అని కేసీఆర్ తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాటి కరువును తలుచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. మనషులే కాదు.. మహబూబ్‌నగర్ చెట్లు కూడా బక్క పడిపోయాయని బాధ పడ్డామని కేసీఆర్ గుర్తు చేశారు. అనేక సందర్భాల్లో కన్నీళ్ల పెట్టకున్నామని కేసీఆర్ తెలిపారు. మమబూబ్‌నగర్ జిల్లా విషయానికి వస్తే.. గత ఉద్యమ సందర్భంలో ఏ మూలకు పోయినా, ఏ ప్రాంతానికి పోయినా, ఎప్పుడు కూడా నేను దుఃఖంతో పోయేదని కేసీఆర్ గుర్తు చేశారు. కండ్లలో నీళ్ల వచ్చేవి. మహబూబ్‌నగర్ దరిద్రం పోవాలంటే ఎంపీగా పోటీ చేయాలని జయశంకర్ చెప్పారు. నేను ఇదే జిల్లా నుంచి పోటీ చేశాను. లక్ష్మారెడ్డి ముందుండి ఆ పార్లమెంట్ ఎన్నిక తన భుజాల మీద వేసుకుని ఎంపీగా గెలిపించారు. ఏ రోజుకైనా మహబూబ్‌నగర్ చరిత్రలో ఒక కీర్తి శాశ్వతంగా ఉంటుంది. పదిహేను ఏండ్లు పోరాటం చేసినప్పటికీ ఎంపీగా ఉంటూనే తెలంగాణ సాధించిన విషయం కూడా చిరస్థాయిగా ఉంటుంది. ఒకనాడు జయశంకర్ నేను నారాయణపేట నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు నవాబ్‌పేట అడవీ మీదుగా మహబూబ్‌నగర్ వస్తున్నాం. లైట్ల వెలుతురులో కనబడే చెట్లను చూసి మేం అనుకున్నాం. మనషులు కాదు చివరకు మభహబూబ్‌నగర్ చెట్లు కూడా బక్కపడిపోయాయని అనుకుని బాధపడ్డాం. ఒక్క గోస కాదు పాలమూరుది. అనక సందర్భాల్లలో కండ్లకు నీళ్ల వచ్చేవి. నడిగడ్డకు పోయినా నాడు కూడా ఏడ్సినం అని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలు పెడుతుంటే గుండెల్లో బాధ కలిగేది అని కేసీఆర్ పేర్కొన్నారు. కృష్ణా పక్కనే పారుతున్నా.. ముఖ్యమంత్రులు రావడం, దత్తత తీసుకోవడం, శిలాఫలకాలు వేయడం తప్ప ఏం లాభం జరగలేదు. ఉద్యమంలో నేనే పాట రాసినా.. పక్కన కృష్ణమ్మ ఉన్న ఫలితమేమి లేకపాయే పాలమూరు, నల్లగొండ, ఖమ్మం మెట్టు పంటలు ఎండే అని పాట కూడా రాశాను. మీ అందరికి తెలుసు. మహబూబ్‌నగర్ నా గుండెల్లో ఉంటుంది. ఎందుకంటే ఇక్కడ దుఃఖం, బాధ పేదరికం ఉన్నది. ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్ష్మారెడ్డి మంత్రి అయ్యారు. చాలా పనులు చేశారు. ఇవాళ రాష్ట్రంలోని డయాగ్నోస్టిక్ సెంటర్లు ఆయన పుణ్యమే అని కేసీఆర్ తెలిపారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే పాలుగారే జిల్లాగా పాలమూరు తయారవుతుందని, లక్ష్మీ అమ్మవారు తాండవం చేసినట్లుగా ఉంటుందని సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌కు సమీప ప్రాంతం జడ్చర్ల. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి 4045 నిమిషాల తొవ్వ. లక్ష్మారెడ్డి పోలేపల్లి సెజ్ తెచ్చాడు. చాలామందికి ఉద్యోగాలు దొరుకుతున్నయ్. రాబోయే రోజుల్లో మీ అందరికి హామీ ఇస్తున్నా. బ్రహ్మాండమైన పరిశ్రమల కేంద్రంగా, ఐటీహబ్‌గా జడ్చర్లను తీర్చిదిద్దే బాధ్యత నాది' అన్నారు. మొదట మంచినీళ్ల బాధ పోవాలి మిషన్ భగీరథ తెచ్చుకున్నాం. ప్రస్తుతం ప్రతి ఇంటికి నల్లా నీరు వస్తున్నయ్. అదేవిధంగా పెండింగ్ ప్రాజెక్టులు ఉండేవి. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్‌ను కూడా పూర్తి చేసుకున్నాం. పాలమూరు ఎత్తిపోతల పథకం 90శాతం పూర్తయ్యింది. పది శాతం పూర్తి కావాలి. అనుమతులు వస్తున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే పాలమూరు పాలుగారే జిల్లాగా.. బంగారు తునకగా మారుతుందన్నారు. అప్పటికి ఇప్పటికి చూస్తే ఎక్కడ చూసినా పంటపొలాలు, వరిచేలతో అద్భుతమైన సీన్ కనిపిస్తుంది. దుందుబి నది ఒకప్పుడు దుమ్ము కొట్టుకొనిపోయింది. ఇవాళ నదిపై చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నాం. బ్రహ్మాండంగా నీళ్ల ఆగి ఉన్నయ్. మొన్న కొల్లాపూర్ వెళ్తుండగా దుందుబి నది దాటుతుంటే.. నదిలోని నీళ్ల కండ్లకు ఆనందం కలిగించాయి. ఒకప్పుడు దుమ్ముకొట్టుకుపోయిన దుందుబి నది జీవనదిలా మారే పరిస్థితి వచ్చింది. రాబోయే రోజుల్లో పాలమూరు ఎత్తిపోతల పూర్తయితే.. చాలా అద్భుతంగా ఈ జిల్లా రూపురేఖలు మారుతాయని అన్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టుకున్నాం. మైనారిటీలు, దళితబిడ్డల, గిరిజనబిడ్డల, బీసీ బిడ్డల కోసం పెట్టుకున్నాం. అగ్రవర్ణాల పేదలు సైతం మాకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఇవ్వాలని అడుగుతున్నారు. నియోజకవర్గానికి ఒకటి 119 చొప్పున ఇస్తామని చెప్పాం. తెలంగాణలో ఉన్న ప్రతిబిడ్డ మన బిడ్డనే. రాష్ట్రంలో ముస్లిం నాయకులకు సెల్యూట్ చేస్తున్నా. మొన్న గణపతి నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ రెండు ఒకటే రోజు వచ్చాయి. హైదరాబాద్‌లో పండగ బ్రహ్మాండంగా జరుపుతారు. రెండుఒకే రోజు వస్తే ఇబ్బందులు తలెత్తుతయి ముస్లిం మత పెద్దలు నిర్ణయం చేసుకొని మిలాద్ ఉన్ నబీని ఒక రోజు వాయిదా వేసుకున్నారు. గంగా జమున తెహజీబ్ అంటే ఇదే. మొత్తం భారతదేశానికే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిచింది. అన్నిమతాలు, కులాల వారు అన్నదమ్ముల్లా ఎట్లా కలిసి ఉంటరు అనేదానికి నిదర్శనంగా తెలంగాణ రుజువు చేస్తున్నదని తెలిపారు.

## కేసీఆర్ నిరంకుశాన్ని నిలువరిద్దాం


### బిఆర్ఎస్‌ను బొందపెట్టేది యువతే

### కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ



కామారెడ్డి, అక్టోబర్ 18 (మనం న్యూస్): తెలంగాణలో నిరంకుశ పాలన చేస్తున్న కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్‌ను బొందపెట్టాలన్నారు. కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ గురించే మాట్లాడుతున్నారని అన్నారు. నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. గత ఉపఎన్నికలను దేశ ప్రజలంతా చూశారని, అక్కడ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వైన్స్ దుకాణాల్లో ప్రతి నెల రూ.60 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవని, కానీ మునుగోడు ఉప ఎన్నిక సమయంలో 20 రోజుల్లోనే రూ.300 కోట్ల విక్రయాలు జరిగాయని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్ మందు పంచలేదు, పైసలూ ఇవ్వలేదన్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, మద్యం పోయకుండా ముందుకు సాగుదామని పిసిసి చీఫ్ చేసిన సవాల్‌కు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించలేదన్నారు. ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందా అన్నది నిరుద్యోగులు ఆలోచించాలన్నారు. కేసీఆర్ మాయ చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ నమ్ముకున్నది ప్రజలను కాదని మద్యాన్ని, డబ్బును నమ్ముకు న్నారన్నారు. నిరుద్యోగులే కథానాయకులై, మీరు కదనరంగంలోకి దిగి, ఇందిరమ్మ రాజ్యం తీసుకు రావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగేనే ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీలు వైఫల్యం చెందినప్పుడు ఓయు, కేయు విద్యార్థులు రంగంలోకి దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ శక్తిని తక్కువగా అంచనా వేయవద్దన్నారు.

## 418 గంజాయి మొక్కలు స్వాధీనం



కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (మనం న్యూస్): గంజాయి సాగుపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ గంజాయి కట్టడికి పక్కాగా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా బుస్సిమెట్ట క్యాంప్ గ్రామంలో 418 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని జైనూరు మండలం బుస్సిమెట్ట క్యాంప్ గ్రామంలో ముగ్గురు రైతులు తమ వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలు పెంతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడుడు నిర్వహించారు. 418 భారీ గంజాయి మొక్కలను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.

## కాంగ్రెస్‌తో ప్రజలకు ఏం అవసరం లేదు



(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్‌లో పచ్చబడ్డ పొలాలను చూడండి. మంచిగైన కాలువలను చూడండి. నిండుకుండలా ఉన్న ఎస్సారెస్పీని చూడండి. అన్నీ చూసి వెళ్లిపోండి కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణం చెడగొట్టకండి అని సూచించారు. 65 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పార్టీ ఎలా పోటీ పడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో అవసరం లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వస్తారట. స్వాగతం. వచ్చి అంకాపూర్ చికెన్ రుచి చూడండి. డిచ్పల్లి రామాలయాన్ని సందర్శించండి. బోధన్ వచ్చి ఆదిత్యాన్ని స్వీకరించండి. కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టకండి అని సూచించారు. 65 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో నిజామాబాద్ జిల్లాలో కేవలం ఒక్క బీసీ సంక్షేమ హాస్టల్ మాత్రమే ఉండేదని, సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 హాస్టళ్లకు పెంచారని చెప్పారు. రాష్ట్రంలో బీసీలు ఎంతమంది ఉన్నారో, వాళ్ల స్థితిగతులు ఏమిటో తెలుసు కాబట్టే ఇవన్నీ చేసుకోగలిగామన్నారు. ఇవాలేమో రాహుల్ గాంధీ వచ్చి బీసీల కులగణన చేయాలంటూ కొత్తగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ వచ్చి తమకు ఏమీ చెప్పనవసరం లేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే తాము బీసీలకు పెద్దపీట వేశామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంటే బీసీల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. దాదాపు 8 వేల మంది బీసీ బిడ్డలకు స్కాలర్ షిప్‌లు అందిస్తూ విదేశాల్లో చదువుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం దేనిని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం మాటలు మాట్లాడే వాళ్లను నమ్ముదామా లేకపోతే ఎన్నికలు లేకున్నా కూడా మీకోసం అండగా నిలబడే సీఎం కేసీఆర్ ని నమ్ముదామా అన్నది ఆలోచించాలని ప్రజలను కోరారు. గతమంతా కరువు కాటకాలతో అల్లాడిన తెలంగాణను బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సస్యశ్యామలం చేశారని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో పెద్ద నాయకుడు అని చెప్పుకునే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ రైతులు సాగునీటి కోసం పడిన కష్టాలు మర్చిపోలేమని స్పష్టం చేశారు. 2014 తర్వాత చెరువులను, కుంటలను, డిస్ట్రిబ్యూటరీ కాలువలను మంచిగా చేసుకుని రైతులకు నీళ్ల అందిస్తున్నామని వివరించారు. తెలంగాణలోనే కాకుండా నిజామాబాద్ జిల్లాలో కూడా సాగు విస్తీర్ణం దాదాపుగా రెట్టింపు అయిందని, మూడు పంటలు సాగు చేసే రైతులు వచ్చారని తెలిపారు. ఒక బోధన్ నియోజకవర్గంలోని 53 వేల మంది రైతులకు రైతుబంధు వస్తోందని అని చెప్పారు. గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధిని పునసమీక్ష చేసుకొని ఇంకా అభివృద్ధి సంక్షేమ ఫలాలను పెంచుకోవాలని నిర్ణయించి సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. భూములేని రైతు కూలీలు, పట్టణ పేదల వంటి వారి కోసం కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ఏది చేసినా కూలంకషంగా ఆలోచించి అధ్యయనం చేసి ప్రకటన చేస్తారని కాబట్టి రైతు భీమా తరహాలో పేదల కోసం కేసీఆర్ బీమాను రూపకల్పన చేశారని వివరించారు. దాదాపు 96 లక్షల మందికి ఈ పథకం వర్తించేలా ప్రణాళికలు రూపొందించామని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని మహిళలందరికీ సౌభాగ్య లక్ష్మి పథకం కింద రూ.3000 ఇవ్వాలని సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టడం చారిత్రాత్మకమని, బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు మొత్తాన్ని రూ. 12 వేలకు చేసుకుంటామని, ఆ తర్వాత ఏటేటా పెంచుకుంటూ వెళ్లి 16 వేలకు తీసుకువెళ్తామని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను చూసి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు మైండ్ బ్లాంక్ అయిందన్నారు. తెలంగాణకు రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీల గురించి పార్లమెంటులో ఎందుకు మాట్లాడలేదని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటును విమర్శిస్తూ పార్లమెంటులో ప్రధాని మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదని అడిగారు. గత పది సంవత్సరాలలో తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం అడుగడుగున అన్యాయం చేస్తున్న ఒక్కరోజు కూడా రాహుల్ గాంధీ ప్రశ్నించలేదని చెప్పారు. రాహుల్ గాంధీ ముత్తాత జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మొదలుపెట్టిన ఎస్సారెస్పీ ప్రాజెక్టును టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మనం పూర్తి చేసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే? ఒక ప్రాజెక్టు మొదలుపెడితే అది పూర్తి కావడానికి రెండు మూడు తరాలు పడుతుందని విమర్శించారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు మొదలుపెట్టి మూడున్నరెండ్లలో పూర్తిచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు, ప్రాజెక్టుల గురించి తెలంగాణలో మాట్లాడడానికి ఏమీ లేదని తేల్చి చెప్పారు. పెట్టుబడి సాయం దుక్కి దున్నడానికి ముందే అందుతుందని, నిరంతర ఉచిత విద్యుత్తు అందుతుందని, దేశంలో నీటి సుంకం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. పంట చేతికొచ్చిన తర్వాత చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. వ్యవసాయం అంటే పండగగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని తెలిపారు. చంద్రబాబు హయాంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేసినప్పుడు కాంగ్రెస్ నాయకుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కుటుంబ పెద్దగా రైతులను కడుపులో పెట్టుకొని ఆదుకునేది సీఎం కేసీఆర్ మాత్రమే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని మార్చాలనుకున్నప్పుడల్లా కాంగ్రెస్ హయాంలో మత కల్లోలాలు చేసే వాళ్ళని, కానీ గత పది ఏళ్లలో ఒక్క మతకల్లోలం కూడా లేకుండా రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెసోళ్లు వచ్చి ఏదో ఒక మాట మాట్లాడతారు? దానికి కౌంటర్‌గా బీజేపీలు మళ్ళీ ఏదో అంటారు. మీ రెండు పార్టీలకు గొడవలతో తెలంగాణ ప్రజల మధ్య దూరం పెరగవద్దు. గంగా జమున తహజీబ్ సంస్కృతిని నాశనం చేయవద్దు అని సూచించారు. అన్ని మతాలకు చెందినవారు శాంతిసామరస్యాలతో తెలంగాణలో ప్రశాంతంగా జీవిస్తున్నారని చెప్పారు. దాంతో హైదరాబాద్‌లో పెద్దపెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని కవిత అన్నారు.

## ప్రవళిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం :కేటీఆర్

### మంత్రి కేటీఆర్‌ను కలిసిన ప్రవళిక కుటుంబసభ్యులు

హైదరాబాద్, అక్టోబర్ 18 (మనం న్యూస్):ఇటీవల హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడిన మర్రి ప్రవళిక కుటుంబసభ్యులు బుధవారం రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌ను కలిశారు. ప్రవళిక కుటుంబసభ్యులకు మంత్రి ధైర్యం చెప్పారు. ప్రవళిక మరణం చాలా దురదృష్టకరమని మంత్రి కెటిఆర్ వారికి ప్రగాఢ సానుభూతిని



వ్యక్తం చేశారు. ప్రవళిక కుటుంబానికి జరిగిన నష్టాన్ని పూడ్చలేమని ఆయన పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకుని చట్టపరంగా శిక్షపడేలా చూస్తామన్నారు. ప్రవళిక కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం.. ఒకరికి ఉద్యోగం ఇస్తామని వాళ్ల కుటుంబానికి మంత్రి భరోసా ఇచ్చారు. కేసు పురోగతిపై డిజిపితో మాట్లాడినట్లు కెటిఆర్ చెప్పారని ప్రవళిక సోదరుడు తెలిపారు. మా కుటుబానికి అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు.



## అవసరమైతే.. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన

కరీంనగర్, అక్టోబర్ 18 (మనం న్యూస్): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే ఉద్యోగాల క్యాలెండర్‌ను ప్రకటించి టీఎస్‌పీఎస్సీ ద్వారా ప్రతి ఏటా ప్రభుత్వ ఖాళీలకు రిక్రూట్‌మెంట్ చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. నిరుద్యోగ యువకుల ప్రభుత్వ ఉద్యోగ కలలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని గత తొమ్మిదిన్నరేళ్లలో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి శ్రీకారం చుట్టిందని రామారావు తెలిపారు. ఇప్పటికే 1.30 లక్షల ఖాళీలను భర్తీ చేశామని, మిగిలిన వాటిని కూడా త్వరలో భర్తీ చేస్తామని బుధవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి మంత్రి హామీ ఇచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో ప్రవల్లిక మతిపై రామారావు మాట్లాడుతూ, ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక యువకుడిపై వేధింపుల కారణంగా ఆమె ఆత్మహత్యకు పాల్పడినప్పటికీ, ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని నిందిస్తున్నాయి. ఆ కుటుంబం తనను సంప్రదించి నిందితులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ప్రవల్లిక సోదరుడికి ఉద్యోగంతోపాటు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. మోదీ చెప్పిన రూ.15 లక్షలు వచ్చినవారు బీజేపీకి.. రైతుబంధు వచ్చినవారు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని సూచించారు. కరీంనగర్ నుంచి గెలిచిన ఎంపీ బండి సంజయ్.. ఈ ఐదేళ్లలో ఏదైనా పని చేశారా అని ప్రశ్నించారు. మోదీ ఎవరికి దేవుడో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎప్పుడూ మతం పేరుతో రాజకీయాలు చేయలేదని.. 9 ఏళ్లుగా తెలంగాణ ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారని స్పష్టం చేశారు. నిజమైన హిందువు ఎవరూ ఇతర మతాలపై దుమ్మెత్తిపోయరని వ్యాఖ్యానించారు.తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్‌లోనే బీజం పడిందని.. కొత్త రాష్ట్రాన్ని రెండుసార్లు కేసీఆర్ చేతుల్లో పెట్టారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని మార్పులు వచ్చాయో గమనించాలని ప్రజలకు సూచించారు. కరీంనగర్‌లో ఎన్ని పనులు పూర్తి చేశామో చూడాలని కోరారు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించామని.. ఇప్పుడు ఎక్కడు చూసినా జలకళే కనిపిస్తోందని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక పింఛను రూ.5 వేలు చేస్తామని.. వెయ్యి గురుకులాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో పల్లెలు బాగుపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో రోడ్లు వస్తున్నాయని... కరెంటు ఉంటోందని.. చదువుకుంటాననే పిల్లలకు రూ.20 లక్షలు ఇచ్చి విదేశాలకు పంపుతున్నామని చెప్పారు. ఇతర పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం వెనక్కి పోతుందని.. అభివద్ధి అంటే పాఠశాలలు, ఆస్పత్రులు, కాలువలకు పునాదులు తీయాలని చెప్పారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను.. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి మిగతా ఉద్యోగాలనూ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో ప్రవల్లిక మతిని కూడా ఆఖరికి రాజకీయం చేశారని మండిపడ్డారు. యువతి కుటుంబ సభ్యులు తన దగ్గరకు వచ్చారని.. న్యాయం చేయాలని కోరారన్నారు. తప్పకుండా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తాం



నస్పూర్, అక్టోబర్ 18, (మనంన్యూస్): బీజేపీ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే గని కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి3గని, మున్సిపాలిటి పరిధిలోని విద్యానగర్‌లో పర్యటించి మాట్లాడుతూ కార్మికుల పిల్లలు ఉన్నత చదువుల కోసం దూరప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం జరుగుతుందని, ఇక్కడ సింగరేణి కార్మికులు ఎంతో కష్టపడి సింగరేణికి లాభాలు తీసుకువస్తే కనీసం వారి పిల్లలకు నాణ్యమైన విద్య ను కూడా కల్పించక పోవడం సింగరేణి యాజమాన్యం, ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యే చేతకానీ తనం అని తెలిపారు. ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇస్తే నస్పూర్ కార్మికుల పిల్లల కోసం ఒక ఇంటర్నేషనల్ స్కూల్, జెఎన్టీయు కాలేజీని నస్పూర్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం నస్పూర్ మున్సిపాలిటీలోని విద్యనగర్‌లో ఏర్పాటు చేసిన పాదయాత్రలో పాల్గొని కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు పేరం రమేష్, కాదాసు భీమయ్య, కాశెట్టి నాగేశ్వర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద కృష్ణ, పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ పనుగంటి మధు, దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మిట్టపల్లి మొగిలి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కొండ వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మద్ది సుమన్, బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు సిరికొండ రాజు, తరాల విజయ్, నాయకులు రాయమల్లు, బద్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్ చెల్లింపుపై అవగాహన



రామకృష్ణాపూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్) : క్యాతనపల్లి మునిసిపాలిటీలో కరెంట్ బిల్లులు ఫోన్‌పే, గూగుల్‌పే తదితర యాప్స్ ద్వారా చెల్లించాలని అవగాహన కల్పిస్తున్న విద్యుత్ సిబ్బంది. బుధవారం రోజున రాజీవ్ చౌక్, బీజోన్ సెంటర్, హనుమాన్ నగర్, కూరగాయల మార్కెట్ ఏరియాలలో గృహ సముదాయాలు, దుకాణ సముధయలలో విద్యుత్ బిల్లులు ఆన్లైన్లో చెల్లించాలని వినియోగదారులను కోరారు. ఆన్లైన్‌లో విద్యుత్ బిల్లు ఏ విధంగా చెల్లించాలో తెలియక సతమతం అవుతున్న వారి కోసమే విద్యుత్ శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ రాజశేఖర్, ఏఈ శ్రీలత, యూడిసి నాగేశ్వరరావు, లైన్మెన్ విజయానంద్ కరుణాకర్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య చేరిక



లక్షెట్టిపేట్, అక్టోబర్ 18, (మనం న్యూస్) : మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, మంచిర్యాల జిల్లా జడ్పి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ముత్తే సత్తయ్య బీ ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బీ ఆర్ ఎస్ కండువా కప్పుకున్నారు. మంగళవారం కరీంనగర్ లోని బహిరంగ సభకు హాజరైన కే టీ ఆర్ సమక్షంలో మంత్రి గంగుల కమలాకర్, పెద్దపల్లి ఎం పీ వెంకటేష్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీటీసీ ముత్తే సత్తయ్య బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ముత్తే సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు వివరించారు. ప్రజలకు మేలు జరిగే విధానాలు తనకు ముఖ్యమని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు ఆనందంగా ఉన్నారని, ప్రజల మద్దతు బీఆర్ఎస్ ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరెన్నో సేవలందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలధ్యక్షుడు చుంచు చిన్నయ్య, తిమ్మాపూర్ సర్పంచ్ చుంచు రవి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అంకతి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



మంచిర్యాల, అక్టోబర్ 18, (మనం న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల్ హైటెక్ సిటీ ఆధ్వర్యంలో స్థానిక వడ్డెర కాలనీ గొల్లవాడ, పెద్దంపేట్, వెంకటాపూర్ గ్రామాలలోని 21 మంది పేద ప్రజలకు కరీంనగర్ జిల్లాలోని రేకుర్తి కంటి ఆసుపత్రికిలో ఉచిత కంటి ఆపరేషన్ చేయించినట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా మందులు, కళ్ల జోళ్లను ఉచింతంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ చెట్ల రామయ్య, సిహెచ్. హనుమంతరావు, జి. కృష్ణమూర్తి, పూరెళ్ళ పోచమల్లు, నరోత్తమరావులు పాల్గొన్నారు.

# దసరా పండుగకు పస్తులేనా...?

- సింగరేణి కార్మికుల ఆవేదన
- ఇంకా అందని లాభాల వాటా, పండుగ అడ్వాన్సులు



మంచిర్యాల, అక్టోబర్ 18, (మనం న్యూస్): దసరా పండగ అంటే సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం. దసరా పండుగను అత్యంత సరదాగా జరుపుకునేది కోల్ బెల్ట్ కార్మికులే ఆ రోజున కొత్తబట్టలు, వీలయితే కొత్త నగలు ధరించాల్సిందే. పిండి వంటలు, మాంసం, మందు సరేసరి. దసరా సందర్భంగా చుట్టాలు పక్కాలతో కార్మిక వీధులు కలకలలాడి పోతుంటాయి. బతుకమ్మ పండుగ అయిపోయిన మరునాడు లేదా ఆ మరునాడు దసరా పండుగను వంద ఏళ్ల క్రితం నాటి నుంచి కోల్ బెల్ట్‌లో ఉత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఉదయమే ఇంటిల్లి పాది లేచి స్నానాలు, పూజలు చేసుకుని మధ్యాహ్నం నుంచి సరదాలు మొదలు పెడతారు. పండగ జరుపుకోవాలంటే సొమ్ము లు కావాలి. రెండు మార్గాల్లో కార్మికులకు న్యాయంగా సొమ్ములు రావా లి. అందులో ఒకటి దసరా పండగ అడ్వాన్సు. దాన్ని ఈ నెల 18 నాడు చెల్లించడానికి యాజమాన్యం తరపున జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐ.ఆర్. అండ్ పి.ఎం. సర్కులర్ జారీ చేసారు. పెర్మనెంట్ ఉద్యోగులకు మరియు బదిలీ వర్కర్స్, ట్రైనీస్ ఎవరైతే గనుల చట్ట ప్రకారం అర్హత పొందారో వారికి 25,000 రూపాయలు, అర్హత పొందని బదిలీ వర్కర్స్, ట్రైనీస్ ఉద్యోగులకు 12,500 రూపాయలను వారి బ్యాంకు అకౌంట్ ఖాతాలో జమచేస్తామని, ఈ మొత్తాన్ని పది వాయిదాలల్లో ఉద్యోగి వేతనం నుంచి రికవరీ చేస్తామని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఈ చెల్లింపు ఆగిపోయింది. ఇక రెండవది, సింగరేణిలో 2022-2 3 ఏడాదికి సంబంధిన 32 శాతం లాభాల వాటా ఈ నెల 16 నాడు చేలింపు కూడా ఆగిపోవడం. ఈ రెండింటి ద్వారా వచ్చే సొమ్ములు ఆగేపో వడంతో కార్మికులు, వారికుటుంబాలు నిరుస్తాహానికి గురి అవుతున్నా రు. ఇన్ని ఏళ్లలో ఎప్పుడు ఈ ఆర్థిక పరిస్థితి కార్మికులకు ఎదురు కాలేదు. రావలసిన దసరా పండు అడ్వాన్సు, లాభాల వాటాలు ఎలక్షన్ కోడ్ వల్ల నిలుపుదల చేసినట్లు సింగరేణి యాజమాన్యం ఒక వైపు చెబుతుం టే మరి కార్మిక సంఘాలు చిత్త శుద్ధితో ఎందుకు స్పందిచడం లేదని, ఎలక్షన్ కోడ్ రాక ముందే నిరణం అయిన ఈ చెల్లింపుల గురించి గుర్తింపు సంఘం టి.బి.జి.కే.ఎస్.తో పాటు మిగిలిన జాతీయ సంఘాలైన సి.ఐ.టి.యు, ఏ.ఐ.టి.యు.సి, ఐ.ఎన్.టి.యు.సి. బి.ఎం.ఎస్. ఎచ్.ఎం.ఎస్ యూనియన్‌లు ఐక్యంగా కూర్చుని ఒక వినతి పత్రాన్ని ఎలక్షన్ కమిషన్‌ను కలసి ఎందుకు ఇవ్వడం లేదని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇ దిలా ఉంటె ఎలక్షన్ కమిషన్ నుంచి దీన్ని ఆపాలని ఏమైనా ఆదేశాలతో కూడిన లేఖను పంపిందా..? లేదా..? అనేది సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘం టి.బి.జి.కే.ఎస్. కార్మికులకు స్పష్టత ఇస్తే తప్ప అందరి మదిలో ఎవరు ఆపమన్నారో తెలిసిపోతుంది, అ జి.ఓ. ఉంటె కార్మికులకు వివరిస్తే బాగుంటుంది అని పరి శీలకుల భావన .ఇక నేను ఒకటి అంటే నువ్వు ఒకటి అన్నట్లు గా గుర్తింపు సంఘం టి.బి.జి.కే.ఎస్. తన మాటల్లో ఎలక్షన్ కమిషన్‌తో సింగరేణి యాజమాన్యం మాట్లాడి రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెబుతుండగా, మిగిలిన సంఘాలు ప్రకటనలు, వినతి పత్రాల ద్వారా ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. లాభాల వాటా ఆపిన విషయమై అన్ని ఏరియాలకు గత శనివారం సాయంత్రం సింగరేణి యాజమాన్యం మెయిల్ ద్వారా ఉత్తర్వ్యులు జారీ చేసింది. దాంతో 40,000 సింగరేణి ఉద్యోగులు ఫ్రేషాన్ అయ్యారు. దసరా పండుగకు కుటుంబపరంగా ఆర్థిక భారం తీరుతుందని సంబర పడ్డారు. ఇక మెయిల్ ద్వారా జారీ చేసిన ఉత్త ర్యులో యాజమాన్యం తెలంగాణా శాసన సభకు సాధారణ ఎన్నికలు నవంబర్ 30 న ఉన్నందున రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ప్రవర్తనా, నియామావళి ప్రకారం కట్టు బడి ఉండటానికి ఈ లాభాల వాటా చెల్లింపును మరో తేదీకి వాయిదా వేస్తున్నట్లు సింగరేణి యా జమాన్యం స్పష్టం చేస్తింది. దాంతో కార్మిక సంఘాలు కూడా యాజమా న్యం నిర్ణయంపై మంది పడ్డాయి. ప్రస్తుత గుర్తింపు సంఘం టి.బి.జి.కే. ఎస్.కు ఇతర కార్మిక సంఘాలకు మధ్య మాటల యుద్దాన్ని మొదలు పెట్టి ఇంకా కొనసాగిస్తూనే ఉన్నాయి కానీ శాశ్వత పరిస్కారం ఎలా అనే దానిపై దృష్టి సారించడం లేదనే విమర్శలు సంఘాలపై వస్తున్నాయి. ఇది ఏమైనా దసరా పండుగ లోపు ఈ సమస్య పరిష్కారం అయి పోయి చెల్లింపులు జరిగితే మంచిదే, అలా జరుగకుండా ఇదే నాన్చుడు ధోరణితో ఉంటె సరి పడు పైసలు రాకుంటే పండగ పూట కార్మికులు, వారి కుటుంబాలకు పస్తులు తప్పవు.

## తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది

- కాంగ్రెస్‌ను గెలిపించండి... అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేయండి
- మరోసారి బిఆర్ఎస్‌ను నమ్మితే బతుకులు దుర్భరమే
- మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి, అక్టోబర్ 18, (మనం న్యూస్): తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక రాష్ట్రాన్నిచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేయాలని సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు సుందరగిరి గ్రామంలో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఆయన ప్రజలను కలిసి, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నామమాత్రంగా అభివృద్ధి జరిగిందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం తెలంగాణను కెసిఆర్ కుటుంబం దోచుకోవడమే సరిపోయిందని విమర్శించారు. యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే వారిని హేళన చేస్తున్నారని, చదువుకున్నవారు వీరికి నచ్చదా? చదువుకొని ఉంటే ప్రశ్నిస్తారని భయమా..? నిరుద్యోగుల గురించి ఆలోచించే కాస్త సమయం వీరికి లేదా..? నిరుద్యోగులంటే చిన్నచూపెందుకని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరూ రాజకీయ ఉద్యోగాలు తెచ్చుకున్నారన్నారు. తెలంగాణ ప్రజల పట్ల ఏమాత్రం కెసిఆర్‌కు ప్రేమ లేదని వారికి కావాల్సింది అధికారం, ప్రజలను దోచుకోవడమే అన్నారు. పిట్టలదొర కథలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతూ చేస్తోన్న పరిపాలన ఎంతో కాలం కొనసాగదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ మేరకు అభివృద్ధి చేసిందో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మరొకసారి కెసిఆర్‌కు అధికారమిస్తే అందరి జీవితాలు దుర్భరంగా మారుతాయని పొన్నం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే సబ్బండ కులాల సాధక బాధలను తీరుస్తామని వెల్లడించారు. పేద ప్రజల అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షానే నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్, అయి రెడ్డి సత్యానారాయణ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబొద్దీన్, పూల లచ్చిరెడ్డి, యువజన జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ బోయిని నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, కోహెడ మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూలం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య




నస్పూర్, అక్టోబర్ 18, (మనం న్యూస్): సింగరేణి గని కార్మికులకు చెల్లించవలసిన లాభాల వాటా, దసరా పండుగ అడ్వాన్సును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న టోకెన్ సమ్మెను కార్మికులు యూనియన్లకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7గనిపై జరిగిన గేట్ మీటింగ్ లో, నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 16వ తేదీన చెల్లించాల్సిన లాభాల వాటాను, దసరా పండుగ అడ్వాన్స్ ను యాజమాన్యం నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 21వ తేదీన తలపెట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మెను కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో ఆర్థిక ప్రయోజనం కల్పించేందుకు కార్మికులకు రావాల్సిన 32 శాతం లాభాల వాటాను, పండగ అడ్వాన్స్‌ను ఆపడం దరుణమన్నారు. సింగరేణి కార్మికులు రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తిని సాధిస్తే సంస్థ లాభాలను అర్జించడం వల్ల లాభాల వాటా పుట్టిందని, ప్రతి సంవత్సరం కార్మికులు లాభాల నుండి వాటాను తీసుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలకు కార్మికులకు చెల్లించాల్సిన లాభాలవాటుకు సంబంధమేంటని ప్రశ్నించారు. యాజమాన్యం ఉద్దేశపూర్వకంగానే కార్మికులకు రావాల్సిన డబ్బులను నిలిపి వేసిందన్నారు. ఎన్నికల కోడ్‌కు ముందే యాజమాన్యం కార్మికులకు ఈనెల 16వ తేదీన లాభాలవాట 32 శాతం చెల్లిస్తామని ఈ నెల నాలుగవ తేదీనే సర్క్యులర్ విడుదల చేసిందని గుర్తు చేశారు. లాభాల వాటా కార్మికులకు చెల్లించకూడదని ఎన్నికల కోడ్‌లో లేదన్నారు. కార్మికులు తీసుకునే లాభాల వాటా ప్రభుత్వ పథకం కాదని, రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అమలు అవుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం సంబంధం లేనటువంటి కార్మికుల లాభాల వాటాను నిలిపివేయడం యాజమాన్యం కుట్రలో భాగమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే కార్మికులకు చెల్లించాల్సిన 32 శాతం లాభాల వాటతోపాటు పండగ అడ్వాన్స్‌ని వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో అవసరమైతే నిరవధిక సమ్మె కైనా వెనకాడబోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాజీ సైదా, మల్లేష్, ఏరియా కార్యదర్శి మారపల్లి సారయ్య, రవీందర్, లక్ష్మణ్, మల్లికార్జున్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, సదానందం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి పూర్తి సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా అదనపు పాలనాధికారి బి. రాహుల్



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 18, (మనం న్యూస్): శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా నవంబర్ 30వ తేదీన జరుగనున్న పోలింగ్ రోజున ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని 003-బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావుతో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 003-బెల్లంపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన జరుగనున్న పోలింగ్, ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలు సజావుగా సాగే విధంగా కృషి చేయాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15 న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లా వ్యాప్తంగా 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీందర్రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన వైద్యుడు కాళీ ప్రసాద్

- ఉచితంగా శస్త్ర చికిత్స చేసి నిరుపేద ప్రాణాలను నిలబెట్టిన వైద్యుడు



మంచిర్యాల, అక్టోబర్ 18, (మనం న్యూస్): చిన్న సమస్యనైనా భూతద్దంలో చూపిస్తూ రోగుల దగ్గర అందిన కాడికి దోచుకుంటున్న వైద్యులు, ఆస్పత్రుల తీరు మనం కథనాలుగా చూస్తూనే ఉన్నాం.. ప్రైవేటు ఆస్పత్రులనాశ్రయిస్తూ జేబులు ఖాళీ చేసుకుంటోన్న ప్రజలు లబోదిబోమంటున్న ఘటనలు కంటూనే ఉన్నాం. కానీ అలాంటి వారందరికి భిన్నంగా నిరుపేదకు ఉచితంగా శస్త్ర చికిత్స చేసి ప్రాణాలను కాపాడి ఇంకా మానవత్వం బతికే ఉందంటూ నిరూపించారు మంచిర్యాలలోని గార్డియన్ ఆస్పత్రి వైద్యులు పగడాల కాళీప్రసాద్. జిల్లాలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన గాదె శ్రీనివాస్ అనే వ్యక్తి ఇటీవల తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో గార్డియన్ ఆస్పత్రిలో చేరాడు. అతనికి తక్షణమే ఆపరేషన్ అవసరం కాగా, దానికి సంబంధించిన మూడు లక్షల రూపాయలు చెల్లించే ఆర్థిక స్థోమత ఆ కుటుంబానికి లేదన్న విషయం కాళీ ప్రసాద్‌కు తెలిసింది. రోగి ప్రాణాలకంటే డబ్బులే ముఖ్యమనే ధ్యేయంతో కొనసాగుతోన్న పలు ప్రైవేటు ఆస్పత్రుల తీరుకు భిన్నంగా ఆయన స్పందించి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా శ్రీనివాస్‌కు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాలు పోశారు. ఈ సందర్భంగా ఏమీ ఆశించకుండా నిరుపేద ప్రాణాలను కాళీ ప్రసాద్ మానవీయతను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

## మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య



మంచిర్యాల, అక్టోబర్ 18, (మనం న్యూస్): ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ డిమాండ్‌తో నిర్వహిస్తోన్న మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న మంచిర్యాల జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు తెలిపారు. త్వరలో హైదరాబాద్ లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం కోసం ఈ నెల 20న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రథయాత్ర ప్రారంభిస్తారని, ఉదయం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన రథయాత్ర సాయంత్రం మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని, కాబట్టి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం జరుగుతున్న రథయాత్రని యావత్ మాదిగ సమాజం మరియు మాదిగ ఉపకులాల సమాజం విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, అనుబంధ సంఘాల జిల్లా ఇంచార్జి గుండా థామస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు జలంపెల్లి శ్రీనివాస్, ముల్కల ప్రశాంత్, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంన్చార్జి ఉప్పకుర్తి సతీష్, కో- ఇన్చార్జి జిల్లపల్లి సుగుణాకర్, నాయకులు మంత్రి మల్లేష్, చెన్నూరి శ్రీనివాస్, చిప్పకుర్తి మల్లేష్, రాసపాక మల్లేష్, చెన్నూరి ప్రేమ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# న్యూజిలాండ్‌ను ఆదుకున్న ఫిలిప్స్

- లాథమ్.. అఫ్గాన్ ఎదుట భారీ టార్గెట్

వన్డే వరల్ కప్లో భాగంగా చెన్నై వేదికగా న్యూజిలాండ్ – అఫ్గానిస్తాన్ మధ్య జరుగుతున్న మ్యాచ్లో మిడిల్ ఓవర్లలో తడ బడ్డా కివీస్ జట్టు ఆఖర్లో పుంజుకుంది. గ్లెన్ ఫిలిప్స్ (74 బంతుల్లో 71, 4 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ టామ్ లాథమ్ (74 బంతుల్లో 68, 3 ఫోర్లు, 2 సిక్సర్లు)లు రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో కివీస్.. 6 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. పది పరుగుల వ్యవధిలో మూడు కీలక వికెట్లు తీసి కివీస్ను ఒత్తిడి లోకి నెట్టిన అఫ్గాన్ బౌలర్లు ఆ తర్వాత అదే జోరును కొన సాగించలేక పోయారు. కీలక దశలో వికెట్లు తీయలేక తంటాలు పడ్డారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు వచ్చిన న్యూజి లాండ్ను ఆది నుంచే స్పిన్ ఉచ్చులో బంధించేందుకు అఫ్గాన్ పక్కా ప్రణాళికతో క్రీజులోకి అడుగుపెట్టింది. తొలి ఓవర్నే యువ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్కు ఇచ్చిన అఫ్గాన్ సారథి హష్మతుల్లా.. అందుకు ఫలి తం రాబట్టాడు. 18 బంతులాడి మూడు ఫోర్ల సాయంతో 20 పరుగులు చేసిన కాన్వేను ముజీబ్ ఏడో ఓవర్లో వికెట్ల ముందు దొరకబుచ్చు కున్నాడు. కానీ మరో ఓపెనర్ విల్ యంగ్ (64 బంతుల్లో 54, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), వన్ డౌన్లో వచ్చిన రచిన్ రవీంద్ర (41 బంతుల్లో 32 , 2 ఫోర్లు, 1 సిక్సర్) రెండో వికెట్కు 79 పరుగులు జోడించారు.

**పది బంతుల వ్యవధిలో మూడు వికెట్లు..**

సాఫీగా సాగుతున్న కివీస్ ఇన్నింగ్స్లో అజ్మతుల్లా ఓమర్జాయ్ పెనుతుఫాను సృష్టించాడు. అజ్మతుల్లా వేసిన 20వ ఓవర్లో రెండో బంతికి రచిన్ రవీంద్రను బౌల్ చేశాడు. ఇదే ఓవర్లో ఆఖరి బంతికి విల్ యంగ్ కూడా ఇక్రమ్ అలిఖిల్ చేతికి చిక్కాడు. మరుసటి ఓవర్ వేసిన రషీద్ ఖాన్.. డారిల్ మిచెల్ (1)ను ఔట్ చేశాడు. దీంతో 20 వ ఓవర్లో 108–1గా ఉన్న కివీస్ స్కోరు.. 21.4 ఓవర్కు వచ్చేసరికి 110–4గా మారింది.

**ఆదుకున్న లాథమ్, ఫిలిప్స్**

110–4గా ఉన్న కివీస్ను కెప్టెన్ లాథమ్, గ్లెన్ ఫిలిప్స్ను ఆదు కున్నారు. ఇద్దరూ కలిసి అఫ్గాన్ బౌలర్లకు మరో ఛాన్స్ ఇవ్వ కుండా వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు. స్కోరు వేగం నెమ్మ దించినా.. ఇద్దరూ వికెట్ కాపాడుకుంటూ వికెట్ల మధ్య వేగంగా పరిగెత్తుతూ స్కోరుబోర్డులో వేగాన్ని పెంచారు. 69 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన ఫిలిప్స్ ఆ తర్వాత రెచ్చిపోయాడు. 43 ఓవర్లకు 205 పరుగులే ఉన్న కివీస్ స్కోరుబోర్డును ఆ తర్వాత ఫిలిప్స్ బాదుడుతో పరుగులు పెట్టించాడు. ఫజల్లా ఫరూఖీ వేసిన 45వ ఓవర్లో ఫిలిప్స్ రెండు భారీ సిక్సర్లు బాదాడు. ఫిలిప్స్ స్ఫూర్తితో లాథమ్ కూడా రెచ్చిపోయాడు. నవీన్ ఉల్ హక్ వేసిన 45వ ఓవర్లో ఆఖరి బంతికి సింగిల్ తీసి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న అతడు.. అజ్మతుల్లా వేసిన 47వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు, ఓ బౌండరీ బాదాడు. కానీ నవీన్ వేసిన మరుసటి ఓవర్లో తొలి బంతికే భారీ షాట్ ఆడబోయిన ఫిలిప్స్.. రషీద్ ఖాన్ చేతికి చిక్కాడు. దీంతో 144 పరుగుల ఐదో వికెట్ భాగ స్వామ్యానికి తెరపడింది.

ఆఖర్లో లాథమ్ను కూడా నవీన్ ఔట్ చేయడంతో చివర్లో వచ్చిన మార్క్ చాప్మన్ (25 నాటౌట్), మిచెల్ శాంట్నర్ (7 నాటౌట్)లు కివీస్ స్కోరును 280 దాటించారు.



# అంపైర్లపై వార్నర్ షాకింగ్ కామెంట్స్..

క్రికెట్లో అంపైర్ల తప్పుడు నిర్ణయాలపై ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ అసహనం వ్యక్తం చేశాడు. శ్రీలంకతో మ్యాచ్లో వార్నర్ అవుటైన తీరు వివాదాస్పదమైన నేపథ్యంలో అంపైర్ల తీరును వార్నర్ తప్పుబట్టాడు. అంపైర్ల కెరీర్లో తీసుకున్న సరైన, తప్పుడు నిర్ణయాల లెక్కలను కూడా బిగ్ స్క్రీన్ చూపించాలని డిమాండ్ చేశాడు. ఆస్ట్రేలియా, శ్రీలంక మధ్య జరిగిన వరల్ కప్ మ్యాచ్లో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్తో పాటు స్టీవ్ స్మిత్ ఎల్బీడబ్ల్యూ అయిన తీరు ఇప్పుడు వివాదాస్పదమవుతోంది. మధుశంక వేసిన ఇన్నింగ్స్ 4వ ఓవర్లో వార్నర్ ఎల్బీడబ్ల్యూగా అవుటయ్యాడు. అయితే ఫీల్ అంపైర్ డెసిష్న వార్నర్ థర్డ్ అంపైర్కు వెళ్లినా డీఆర్ఎస్లో అంపైర్స్ కాల్ వచ్చింది. దీంతో ఫీల్ అంపైర్ నిర్ణయాన్నే ఫైనల్ చేస్తూ థర్డ్ అంపైర్ కూడా వార్నర్ను అవుట్గా ప్రకటించాడు. దీనిపై వార్నర్ అసహనం వ్యక్తం చేశాడు. వార్నర్ మాత్రమే కాదు.. అదే ఓవర్ ఆఖరి బంతికి ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ కూడా ఇదే తరహాలో ఎల్బీడబ్ల్యూగా వెనుతిరిగాడు. స్మిత్ కూడా ఫీల్ అంపైర్ డెసిషన్ను ఛాలెంజ్ చేయగా.. డీఆర్ ఎస్లో అంపైర్స్ కాల్ అని వచ్చింది. ఈ అవుట్ కూడా వివాదా స్పదమవుతోంది.

ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడిన వార్నర్.. ఎలాగైతే బ్యాటర్లు, బౌలర్ల గణాంకాలను బిగ్ స్క్రీన్ చూపిస్తారో, అదే తరహాలో అంపైర్ల సరైన, తప్పుడు నిర్ణయాలకు సంబంధించిన గణాంకాలను కూడా పెద్ద తెరపై చూడాలనుకుంటున్నానన్నాడు. 'బంతి నా ప్యాడ్లను లెగ్ సైడ్ తాకి వెళుతోందంటే అది కచ్చితం గా వికెట్లకు తాకదని అర్థం. అందుకే నేను అంత అసహనానికి గురయ్యాను. వెంటనే అంపైర్ జోయెల్ని కూడా బంతి బయట వైపు వెళుతుంటే అవుట్ ఎలా ఇచ్చావని అడిగాను. దానికి అతడు బంతి స్వింగ్ అవుతోందని, అందుకే అవుట్ ఇచ్చాన న్నాడు. కానీ రీప్లేలో బంతి స్వింగ్ అవుతున్నట్లు కనిపించలేదు. అందుకే నాకు ఇబ్బందిగా అనిపించింది' అని వార్నర్ చెప్పుకొచ్చాడు.

టాలీవుడ్‌లో ఒకప్పుడు వరుస హిట్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ రెజీనాకు ఈ మధ్య కాలంలో ఒక్క హిట్ సినిమా కూడా పడలేదు.. దాంతో ఈ అమ్మడు సోషల్ మీడియాలో బిజీ అయ్యింది.. తన లేటెస్ట్ ఫొటోలతో కుర్రకారకు మత్తెక్కిస్తుంది.. తాజాగా ట్రెండీ వేర్‌లో కస్సుమనే అందాలతో ఫోటో షూట్ చేసింది.. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది.. ఆ ఫోటోలు ప్రస్తుతం తెగ వైరల్ అవుతున్నాయి.. రెజీనా పిల్లా నువ్వులేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ లాంటి చిత్రాలతో రెజీనా క్రేజ్ తెచ్చుకుంది.. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో కుర్రకారును ఆకట్టుంది.. అడవి శేష్ హీరోగా తెరకెక్కిన ఎవరు చిత్రంలో రెజీనా నెగిటివ్ షేడ్స్‌లో అదరగొట్టింది. అంతకు ముందు గ్లామర్ రోల్స్ చేసిన రెజీనా ఈ చిత్రంలో కథకు తగ్గట్లుగా బోల్‌గా నటించింది. ఇక చివరగా రెజీనా శాకినీ డాకిని అనే చిత్రంలో నటించింది.. ఆ సినిమా పెద్దగా క్రేజ్‌ను అందుకోలేక పోయింది.. గ్లామర్ రోల్స్ దొరికితే అందాలు ఆరబోయడానికి రెజీనా వెనకడుగు వేయదు. అలాగని ఆమె కేవలం గ్లామర్ రోల్స్ కోసమే ఎదురుచూడడం లేదు. వైవిధ్యం ఉన్న పాత్రలని కూడా సెలెక్ట్ చేసుకుంటుంది.. రెజీనా ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళంలో కూడా ప్రయత్నాలు చేస్తోంది.. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన హాట్ ఫోటోలబు సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.. ఒక ఈవెంట్‌లో పాల్గొన్న రెజీనా.. స్కై బ్లూ కలర్ ట్రెండీ అవుట్ ఫిట్‌లో తలుక్కుమనిపించింది.. ఎప్పటిలాగే తన స్టన్నింగ్ స్ట్రక్చర్ తో కిరాక్ అనిపించే పరువాలతో చూపు తిప్పుకోలేని విధంగా హొయలు పోతోంది. తన గ్లామర్‌తో కుర్రాళ్ళకి కనువిందు అందించడమే కాదు కసి చూపులతో కలవరపెడుతోంది కూడా.. ప్రస్తుతం ఈ అమ్మడు చేతిలో ఒక్క సినిమా కూడా లేదు..ఆఫర్స్ కోసం ఈ క్రేజీ బ్యూటీ ఎదురుచూస్తోంది.. నెకస్ట్ ఏ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేస్తుందో చూడాలి..

# కుర్రాళ్ళకు హీటెక్కిస్తున్న రెజీనా..




# అడివి శేష్.. ఆ మాటతో తికమక!

టాలీవుడ్‌లో ప్రస్తుతం థ్రిల్లర్ సినిమాల కేరాఫ్ అడ్రెస్ హీరో అడివి శేష్. ఈ టాలెంటెడ్ హీరో నుంచి ఓ సినిమా వస్తుందంటే.. అది పక్కా ఏదో మ్యాజిక్ క్రియేట్ చేస్తుంది అనే ఆసక్తి చాలా మందిలో ఉంటుంది. తాజాగా ఆయన చేసిన ఓ ట్వీట్. అందరినీ తికమకలో పడేసింది. చాలా మంది అసలు ఆయన ఎందుకు, ఎవరిని ఉద్దేశించి పెట్టారు అని ఆలో చిస్తున్నారు. వివరాళ్లోకి వెళితే.. ఓ వైపు హీరోగా, మరోవైపు రచయిత, దర్శ కుడిగా రాణిస్తున్న నటుల్లో అడివి శేష్ ఒకరు. చిత్ర పరిశ్రమలో గాడ్ఫాదర్ లేకుండా యాక్టర్ అవ్వాలనే ఇంట్రెస్ట్‌తో అమెరికా నుంచి వచ్చి స్వశక్తితో ఎదిగారు. కెరీర్ ప్రారంభంలో సహాయనటుడిగా, విలన్ పాత్రలు పోషిం చారు. ఆ తర్వాత క్షణం చిత్రంతో హీరోగా మారారు. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో గూఢచారి, ఎవరు వంటి సస్పెన్స్ థ్రిల్లర్లలో నటించి ఆకట్టు న్నారు. అలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయ న.. గతేడాది ద్వితియార్థంలో మేజర్ చిత్రంతో పాన్ ఇండియా రేంజ్లో సక్సె స్ అందుకున్నారు. అదే ఏడాది చివర్లో హిట్టు–2తో మరో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ప్రస్తుతం గూడచారి 2 సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంటూనే ఇతర సినిమాల కథల మీద చర్చలు జరుపుతున్నారు. ఇక సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే శేష్ తాజాగా ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. ఎంత వచ్చిందో ముఖ్యమే అన్నయ్యా.. కానీ ఎంత బాగుం దనేది అంతకన్నా ముఖ్యం. అని వ్యాఖ్య రాసుకొచ్చారు. మరి ఎవరిని ఉద్దేశించి, ఎందుకు పెట్టారో తెలియలేదు. దీంతో దీని వెనక కారణం ఏమై ఉంటదా అని ఆరాతీస్తున్నారు. అయితే హాయ్ నాన్న మూవీ టీజర్ ఈవెం ట్ ప్రెస్‌మీట్‌లో నానితో ఓ విలేకరి.. జెర్సీ, శ్యామ్ సింగరాయ్ కలెక్షన్స్ తక్కువ వచ్చాయి అంట కదా అని ప్రశ్నించగా.. నాని అసహనం వ్యక్తం చేశారు. బహుశా అడివిశేష్ ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చి ఉంటారని అంతా అనుకుంటున్నారు.



## మనం సినిమా

manamcinema

# సిద్ధూ కొత్త సినిమా ప్రారంభం..



డీజే టిల్లుతో ఓవ్నైట్ పాపులారిటీ తెచ్చుకున్న సిద్ధూ.. ఆ క్రేజ్‌ను కాపాడు కునేందుకు తెగ ఆరాటపడుతున్నాడు. సిద్ధూకు ఈ సినిమా తెచ్చి పెట్టిన క్రేజ్ అంతా ఇంతా కాదు. అప్పటివరకు తనవైపు చూడని మేకర్స్ కూడా తలుపు తట్టి మరీ అవకాశాలు ఇస్తున్నారు. అయితే సిద్ధూ మాత్రం ఆఫర్లు వస్తున్నాయి కదా అని ఏది పడితే అది చేయకుండా.. కాస్త ఎక్కువ టైమ్ తీసుకున్నా సరే ఆడియెన్స్‌కు బెస్ట్ ఎంటర్టైనమెంట్ ఇవ్వాలని ప్రయత్నిస్తు న్నాడు. ప్రస్తుతం సిద్ధూ టిల్లూ స్క్వేర్‌తో బిజీగా గడుపుతున్నాడు. ఇక ఇటీవలే సిద్ధూ తన కొత్త సినిమాను ప్రకటించాడు. తెలుసు కదా అనే టైటిల్తో ప్రముఖ డిజైనర్ నీరజ కోన డెబ్యూ దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఓ స్పెషల్ గ్లింప్స్ను కూడా రిలీజ్ చేశాడు. కాగా తాజాగా ఈ సినిమా పూజా కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. నేచురల్ స్టార్ నాని ముఖ్య అతిథిగా వచ్చి సిని మాను లాంఛ్ చేశాడు. ఈ వేడుకకు నితిన్, ఆది, దర్శకులు హరీష్ రెడ్డి, బాబీ, నందినీ రెడ్డిలతో పాటు ఈ సినిమా హీరోయిన్లు రాశీఖన్నా, శ్రీనిధి శెట్టిలు వచ్చారు. ప్రస్తుతం ఈ లాంఛింగ్ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ సినిమా ఓ ట్రయంగిల్ లవ్‌స్టోరీ అని.. థియేటర్కు వచ్చే ప్రేక్షకుడు ఏమేమి కోరుకుంటాడో అవి పుష్క లంగా ఉండబోతున్నట్లు మేకర్స్ చెప్పారు. ఎమోషన్, ఎంటర్టైన మెంట్, హాస్యం ఇలా అన్ని కలిసిన విందు భోజనంలా సినిమా ఉండబో తుందట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ థమన్ స్వరాలు అందిస్తున్నాడు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.